www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
SCAN ME
యాదాద్రి భువనగిరి | బుధవారం 30, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 287 | పేజీలు: 08 | వెల: 5/-

## ఆపరేషన్ సింధూర్‌పై సందేహాలా..?



- ఉగ్రమూకలను అణచివేస్తే సంతోషించరా
- మాజీ హోంమంత్రికి ఉగ్రవాదుల ఉనికిపై అనుమానాలా
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై అమిత్ షా ప్రసంగం
- చిందబరం వ్యాఖ్యలపై గట్టిగా కౌంటర్
- ముగ్గురు పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెట్టామని వెల్లడి

న్యూఢిల్లీ,జూలై29(వార్త వేదిక సూర్య): పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారణంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ చేపట్టిన ఆపరేషన్‌పై విపక్షాలు సంతోషం వ్యక్తం చేస్తాయనుకుంటే.. సందేహాలు వ్యక్తం చేస్తున్నాయంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. లోక్‌సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో అమిషా మాట్లాడారు. విపక్ష ఎంపీల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయన్నారు. ఉగ్రవాదులను మట్టు-బెడితే ఆనందం వ్యక్తం చేస్తారనుకున్నానని.. కానీ విపక్ష సభ్యులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచించాలంటూ హితవుపలికారు. ఉగ్రవాదులు చనిపోయారన్న సంతోషం వారిలో కనిపించలేదని చెప్పారు. ఉగ్రవాదులు పాక్ నుంచే వచ్చారనేందుకు.. ఆధారాలు ఉన్నాయా అన్న చిదంబరం ప్రశ్నకు అమిత్ షా స్పందించారు. పాక్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. పాక్‌కు క్లీన్‌చిట్ ఇవ్వాల్సిన అవసరం ఏంటంటూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రశ్నించారు. కేంద్ర హోంశాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడటం తగదని హితవు పలికారు. ఉగ్రవాదులు పాకిస్తాన్ నుంచి వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలున్నాయని స్పష్టం చేశారు. ఉగ్రవాదుల నుంచి కొన్ని పాక్ వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నామని అమిత్‌షా క్లారిటీ ఇచ్చారు.ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నట్లు- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. పహల్గాం ప్రతీకారాన్ని ధృవీకరించారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని మట్టుబెట్టినట్లు వెల్లడించారు. పహల్గాంలో పర్యాటకులను హత్య చేశారు. టూరిస్టులను ఉగ్రవాదులు అతికిరాతకంగా హత్య చేశారు. కుటుంబ సభ్యులు ముందే కాల్చి చంపారు. మంతం, పేరు అడిగి మరీ

మిగతా 2లో..

## కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు

- ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ
- ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలకు బుద్ధి చెప్పాం
- సిందూర్‌లో త్రివిధ దళాలు సత్తా చాటాయి
- కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన త్రివిధ దళాలు
- ఆపరేషన్‌పై కాంగ్రెస్, విపక్షాల తీరు దారుణం
- సైన్యం స్థైర్యం దెబ్బతినేలా వ్యాఖ్యలు
- హెడ్‌లైన్స్‌లో ఉండేలా చేస్తున్న వారికి ప్రజల్లో స్థానం లేదు
- ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం



న్యూఢిల్లీ,జూలై29(వార్త వేదిక సూర్య): పాక్‌తో కాల్పుల విరమణలో అమెరికా పాత్రను లోక్‌సభ వేదికగా ప్రధాని మోడీ తోసిపుచారు. ఇందులో మూడో వ్యక్తి ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. ఇదే సందర్భంలో ప్రధాని మోదీ.. కాంగ్రెస్, విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో వాడీ వేడిగా జరిగిన చర్చకు సమాధానం గా ప్రధాని మోదీ ప్రసంగించారు.

మిగతా 2లో..

## సైన్యం చేతులు కట్టేసి.. పాక్‌తో సయోధ్య

- ఉగ్రదాడులకు ధీటుగా సమాధానం చెప్పడంలో విఫలం
- దమ్ముంటే ట్రంప్ వ్యాఖ్యలను ఖండించాలి
- ఆపరేషన్ సిందూర్ చర్చపై రాహుల్



న్యూఢిల్లీ,జూలై29(వార్త వేదిక సూర్య): ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనికుల చేతులు కట్టేశారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సాయుధ దళాలకు మద్దతుగా నిలిచే విషయంలో ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం కొరవడిందని విమర్శించారు. తాము యుద్ధం కోరుకోవడం లేదని పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వమే తెలియజేసిందన్నారు. 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ సందర్భంగా లోక్‌సభలో

మిగతా 2లో..

## సిఎం రమేశ్ ఇంటికి వెళ్లావా లేదా..?

**రమేశ్ వ్యాఖ్యలపై ఎందుకు సమాధానం లేదు**

**కెటిఆర్‌కు సవాల్ చేసిన మంత్రి సీతక్క**



హైదరాబాద్,జూలై29(వార్త వేదిక సూర్య): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. రాజ్యసభ ఎంపి సిఎం రమేష్ ఇంటికి వెళ్లిన విషయంపై కెటిఆర్ ఎందుకు స్పష్టత ఇవ్వడంలేదని అడిగారు. కెటిఆర్ అబద్దాలకోరు అనేది సిఎం రమేష్ మాటల్లో తెలుస్తుందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కు కాలేదని కెటిఆర్ ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కశాతం ఓట్లు తేడా వస్తే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓట్లన్నీ బిజెపికి వెళ్లాయని.. కెటిఆర్ గుండెపై చేయి వేసుకొని ఈ విషయంపై క్లారిటీ- ఇవ్వాలని సీతక్క డిమాండ్ చేశారు. లిక్కర్ స్కామ్‌లో ఎంఎల్‌సి కవిత అరెస్టు తరువాత తన ఇంటికి కెటిఆర్ వచ్చారని రాజ్యసభ ఎంపి సిఎం రమేష్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కవితను విడుదల చేస్తే బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేస్తానన్నారని సిఎం రమేష్ మీడియాతో చెప్పారు. తన వల్లే కెటిఆర్గెలిచారని రమేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ గురించి చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయని తనకు సంస్కారం అడ్డువస్తుందన్నారు. కవిత అరెస్ట్ తర్వాత నువ్వే నా ఇంటికి వచ్చావు. బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తానని అప్పుడే చెప్పావు. కవితను విడుదల చేస్తే బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తానని నువ్వు చెప్పిన విషయం మరిచిపోయావా? అని ప్రశ్నించారు. అలాగే, 'నా వల్లే నువ్వు ఎన్నికల్లో గెలిచావు. కేవలం 300 ఓట్ల మెజారిటీతో గెలిచిన విషయం నీకు తెలుసు. నీ గురించి చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయి. కానీ నా సంస్కారం అడ్డువస్తోందని సీఎం రమేష్ అన్నారు. ఈ క్రమంలో కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. సీఎం రమేష్ ఇంటికి వెళ్లిన విషయంపై కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. కేటీఆర్ అబద్ధాలు మాట్లాడుతారనేది ఎంపీ రమేష్ మాటల్లో చూశాం. ఎన్ని అబ ద్ధాలు చెప్పినా కొద్దిరోజుల్లో నిజం తెలుస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు.



## కాలుష్యరహిత హైదరాబాదే లక్ష్యం

- పాతికేళ్ల అవసరాలకు తగినట్లు ప్రణాళికలు
- మెట్రో పనులు వేగవంతం చేయాలి
- నగరానికి ఐకానిక్‌గా మూసీ అభివృద్ధి ఉండాలి
- ఎంఏయూడీ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై29(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... అటువంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదన్నారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని సీఎం ఆదేశించారు.

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని... ఇందుకు రానున్న 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇందుకుగానూ ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు.

నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని సీఎం సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని... నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి సరఫరా

మిగతా 2లో..

## అఖిలపక్షంకన్నా ఎన్నికల ప్రచారమే ముఖ్యమా?

- ఉగ్రవాదులను ఏరివేసామని అబద్ధాలు ప్రచారం చేస్తారా
- అబద్ధాల కార్ఖానాలు ఏర్పాటు చేసిన బిజెపి
- సిందూర్‌పై రాజ్యసభ చర్చలో ఖర్గే ఘాటు వ్యాఖ్యలు
- నడ్డా అభ్యంతరం....విపక్షం డిమాండ్‌తో క్షమాపణలు



న్యూఢిల్లీ,జూలై29(వార్త వేదిక సూర్య): ఆపరేషన్ సిందూర్ పై రాజసభ్యలోనూ వాడీవేడీ చర్చ జరిగింది. ఈ క్రమంలో రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గేపై సభాపక్ష నేత జేపీ నడ్డా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం తీవ్ర వాగ్వాదానికి కారణమైంది. దీంతో అధికార, విపక్ష సభ్యుల చప్పుళ్లతో సభ కొద్దిసేపు దద్దరిల్లింది. చివరకు తన వ్యాఖ్యలను నడ్డా వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పడంతో సభ సద్దుమణిగింది. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దాదాపు గంటపాటు ప్రసంగించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీపైనా

మిగతా 2లో..



## నిండుకుండలా నాగార్జున సాగర్

- 14 గేట్లు ఎత్తి నీటిని విడదల చేసిన మంత్రులు
- రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం
- ప్రాజెక్టుల్లో పేరుకున్న పూడికను తొలగిస్తాం
- 26 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న సాగర్
- మంత్రి అడ్లూరితో కలసి సాగర్ గేట్లు ఎత్తిన మంత్రి ఉత్తమ్

నాగార్జునసాగర్,జూలై29(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని,అలాగే పూడిక

మిగతా 2లో..

## బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ దోబూచులాట

- కమ్యూనిస్టుల కోటలో పాగా వేద్దాం
- కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కాలం చెల్లుతోంది
- కమ్యూనిస్టు కోటల్లో విరబూస్తున్న కమలం
- ఖమ్మం కార్తకర్తలకు అదే స్ఫూర్తి కావాలి
- కాంగ్రెస్ తీసుకొచ్చింది బీసీల రిజర్వేషన్ల బిల్లు కాదు
- ముస్లింల రిజర్వేషన్ల బిల్లు
- రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- ఖమ్మం నగర అభివృద్ధికి మోదీ ప్రభుత్వం రూ.450 కోట్లు కేటాయించింది
- ఖమ్మం జిల్లా కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు



ఖమ్మం,జూలై29(వార్త వేదిక సూర్య): జిల్లాలో బిజెపి మరింత బలపడుతోంది. ఇప్పటి వరకు ఈ జిల్లా కమ్యూనిస్టుల గడ్డగా భావించేవారు. అయితే రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా బిజెపి అడ్డాగా మారనుంది. వెస్ట్ బెంగాల్‌లో అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలు తమ పార్టీని వదిలి బిజెపిలో చేరారు. ఖమ్మం జిల్లాలో కూడా కమ్యూనిస్టు కార్యకర్తలు బిజెపిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. వారికి స్వాగతం

మిగతా 2లో..

## బీసీ రిజర్వేషన్ల కోసం 72 గంటల నిరాహార దీక్ష

- ప్రభుత్వ అనుమతితో 4 నుంచి దీక్షకు దిగుతా
- లేదంటే ఎక్కడుంటే అక్కడే దీక్ష చేస్తా
- జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరిక



హైదరాబాద్,జూలై29(వార్త వేదిక సూర్య): బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆగస్టు 4, 5, 6 తేదీల్లో తాను 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయబోతున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం ప్రకటించారు. ప్రభుత్వ అనుమతి కోరి దీక్షకు దిగుతానని ఒక వేళ అనుమతి ఇవ్వకపోతే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను 72 గంటలు దీక్ష చేస్తే నాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ .... 2018 పంచాయతీ రాజ్ సవరణ చట్టాన్ని

మిగతా 2లో..


## విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# బీసీ రిజర్వేషన్ల కోసం 72 గంటల నిరాహార దీక్ష

(మొదటి పేజీ తరువాయి)

సవరణ చేస్తూ తెలంగాణ జాగృతి చేసిన డిమాండ్ తోనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసిందని చెప్పారు. తమిళనాడులో గవర్నర్ జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నారని మరి తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ వద్ద పెండింగ్ అంశంపై కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే సానుకూల తీర్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో కేసు వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఒప్పందం కారణంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం లేదని కవిత ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో కేసు వేయాలన్నారు. తాము ఢిల్లీలో చేసే ధర్నాకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటు-న్నారు... ఇదేమైనా సత్రం భోజనమా ? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం

తరపున అఫీషియల్ గా అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షం ఢిల్లీకి రావాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, అన్ని రాజకీయ పార్టీలకు ప్రభుత్వం లేఖలు రాయలన్నారు. పొన్నం ప్రభాకర్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం డ్రామా చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా శూన్యం అని రిజర్వేషన్ల విషయంలో బీజేపీ తప్పించుకుంటోందని విమర్శించారు. బీజేపీ బీసీ సీఎం, బీసీ పీఎం అంటు-న్న బీజేపీకీ బీసీలపై చిత్తశుద్ధి లేదని కవిత ధ్వజమెత్తారు.

## ఆపరేషన్ సిందూర్‌పై సందేహాలా..?

(మొదటి పేజీ తరువాయి)

చంపడం దారుణం. పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని హతమార్చం. ఈనెల 22న శాటిలైట్ ఫోన్ సిగ్నల్ ద్వారా ఉగ్రవాదుల కదలికలను గుర్తించాం. ఆపరేషన్ మహాదేవ్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉగ్రదాడి జరిగిన రోజునే జమ్ము భద్రతపై సమీక్షించాం. ఉగ్రవాదులను ఆశ్రయం ఇచ్చిన వారిని కూడా అరెస్ట్ చేశాం. ఉగ్రశిబిరాలను మట్టిలో కలిపేశాం. ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, జమ్ము పోలీసులకు అభినందనలు' అని అమిత్ షా తెలిపారు. ఉగ్రవాదుల్ని హతమార్చాం అంటే విపక్షాలు సంతోషిస్తాయనుకున్నానని, కానీ సందేహాలు వ్యక్తం చేస్తున్నారంటూ షా వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్ సమీపంలో ఉన్న హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్టు- నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో గడిచిన నెలరోజులుగా ఆ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. లష్కరే, జైషే ఉగ్రవాదుల కదలికల కోసం గడిచిన 14 రోజులుగా మరింత ముమ్మరంగా నిఘాను పెంచాయి. ఈ క్రమంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో రెండు రోజుల కిందట అనుమానస్పద కమ్యూనికేషన్లను భారత సైన్యం పసిగట్టింది. సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు- పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్టు- అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్టు- పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. అమాయక పౌరులపై దాడులు చేస్తే మా ప్రతి స్పందన గట్టిగా ఉంటుందని హెచ్చరించారు. విపక్ష ఎంపిల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని, ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. పహల్గాం దాడి బాధితులను కలిసి వారి బాధలు తెలుసుకున్నామని, పహల్గాం దాడి ఘటనను వెంటనే ఎన్ఐఎకు అప్పగించామని వివరించారు. ఉగ్రవాదులు పాక్ నుంచి వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, ఉగ్రవాదుల నుంచి పాక్‌లో తయారైన పత్రాలు, చాక్లెట్లు- స్వాధీనం చేసుకున్నామని, కేంద్ర హోంశాఖ మంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం తగదని అమిత్ షా చురకలంటించారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు గమనించి కాంగ్రెస్ నేతలు మాట్లాడాలని సూచించారు.

ఆపరేషన్ సింధూర్‌పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరంగా చెప్పారని, పహల్గాం తీవ్రవాదుల దాడిలో 26 మంది మృతి చెందారని, మృతుల్లో నేపాల్ వ్యక్తి కూడా ఉన్నారని తెలియజేశారు. పహల్గాం దాడి కేవలం పర్యాటకులపై కాదు అని, దేశంపై దాడి పరిగణించాలని, పహల్గాం దాడి చేసిన ఉగ్ర వాదులను మట్టిలో కలిపేశామని, ఆనాడు 140 కోట్ల మంది ప్రజల గుండెచప్పుడును ప్రధాని మోదీ వివరించారని అమిత్ షా గుర్తు చేశారు. పాక్‌పై దాడులు చేసేందుకు భద్రతాబలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, మే 7న ఆపరేషన్ సింధూర్ చేపట్టామని, 9న ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశామని, మన భద్రతా దళాల దాడుల్లో ఒక్క పాక్ పౌరుడు కూడా మరణించలేదన్నారు. పాక్‌లో వందల కిలో మీటర్ల లోపలికి వెళ్లి ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. భద్రతా దళాల దాడుల్లో పలువురు ఉగ్రవాద నేతలు కూడా హతమయ్యారని వివరించారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ప్రపంచానికి చాటిచెప్పామని, పాకిస్తాన్ దాడుల్లో ఇక్కడి గురుద్వారా, దేవాలయం ధ్వంసమయ్యాయని హోంశాఖ మంత్రి తెలియజేశారు.


## సైన్యం చేతులు కట్టేసి.. పాక్‌తో సయోధ్య

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ ప్రసంగిస్తూ.. పహల్గాం ఉగ్రదాడిని పాకిస్తాన్ కుట్రపన్నిన క్రూరమైన ఘటనగా పేర్కొన్నారు. సాయుధ దళాలను ఉపయోగించాలనుకుంటే.. బలమైన రాజకీయ సంకల్పం ఉండాలి. వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. కానీ.. ఆపరేషన్ సింధూర్ విషయంలో మన సైనికుల చేతులు కట్టేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సున్నితమైన వివరాలను దాయాదికి వెల్లడించారు. అర్ధరాత్రి 1.05 గంటలకు ఆపరేషన్ ప్రారంభమైందని.. 1.35కు పాకిస్తాన్‌కు ఫోన్ చేసి సైనికేతర లక్ష్యాలను ఛేదించామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారన్నారు. ఉద్రిక్తతలు పెంచే ఆలోచన లేదని దాయాదితో చెప్పామన్నారు. అంటే.. పాక్‌తో యుద్ధం చేసే ఆలోచన లేదని ఆయన చెప్పకనే చెప్పారని రాహుల్ గాంధీ విమర్శించారు.

పాక్ విజ్ఞప్తి మేరకు యుద్ధాన్ని ఆపామని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు.. భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటివరకు 29 సార్లు చెప్పుకొన్నారు. ఇందిరా గాంధీలో ధైర్యం ఉంటే.. ట్రంప్ 'అబద్ధాలకోరు' అని, భారత్ యుద్ధవిమానాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని ప్రధాని మోదీ లోక్‌సభలో ప్రకటించాలని రాహుల్ డిమాండ్ చేశారు. 'ఆపరేషన్ సింధూర్'కు ముందు అన్ని పార్టీలు ప్రభుత్వానికి అండగా నిలిచాయని, తాను పహల్గాం దాడి బాధిత కుటుంబాలను పరామర్శించినట్లు తెలిపారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఎవరైనా రిటైర్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

# కాలుష్యరహిత హైదరాబాదే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలని సీఎం సూచించారు.

ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు. మార్గదర్శకాల రూపకల్పనలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాతబస్తీలో మెట్రో పనుల పరిస్థితిపైనా సీఎం ఆరా తీశారు. అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించబోమని హెచ్చరించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు.

మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సీఎం సూచించారు.

మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అనుమతులు, నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని అధికారులకు తెలిపారు. నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపైనా సీఎం సమీక్షించారు. మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని సీఎం ఆదేశించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలని... పార్క్, మీరాలం ట్యాంక్ తోపాటు నగరాన్ని వీక్షించేలా హోటల్ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి (హెచ్ఎండీఏ ఏరియా) కార్యదర్శులు ఇలంబర్తి, టి.కె.శ్రీదేవి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ కే.శశాంక, వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఇ.వి. నరసింహారెడ్డి, జేఎండీ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత కూడా మాకు చెప్పలేదు. మే 9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాతో ఫోన్‌లో మాట్లాడారు. పాక్ భారీగా దాడి చేయబోతోందని ఆయన హెచ్చరించారు. పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు చెప్పా. పాక్‌కు ఎవరు సాయం చేసినా.. చూస్తూ ఊరుకొనేది లేదని చెప్పాం. పాక్ ఎలాంటి దాడి చేసినా మేం చూసుకుంటామని వాన్స్‌కు చెప్పాం. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెప్తామని జేడీ వాన్స్‌కు చెప్పాం. పాక్‌కు ఎవరు సహాయం చేసినా.. చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశాం. పాక్‌కు చిరకాలం గుర్తుండి పోయే సమాధానం ఇచ్చాం. పాక్ డీజీఎం అర్ధరాత్రి ఫోన్ చేసి దాడులు ఆపాలని బతిమాలితేనే ఆపరేషన్ సిందూర్ నిలిపివేశామని అన్నారు. ఈ ఆపరేషన్ సందర్భంగా త్రివిధ ధళాలకు సంపూర్ణ స్వేచ్ఛ నిచ్చామని మోదీ తెలిపారు. భారత సైన్యం పాక్‌లో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిందని, ఊహలకు కూడా అందని విధంగా టెర్రరిస్టులను శిక్షించామని, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలోనే కలిపేశామని అన్నారు. ఏప్రిల్ 22న కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పహల్గాం దాడులు అన్నారు. ఈ దాడి తర్వాత ఉగ్రవాదులను మట్టిలో కలుపుతామని ప్రతినబూనాం. ద్రోహులకు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని చెప్పాం. ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాలని అఖిలపక్ష భేటీలోనూ చర్చించాం. పాక్ భూభాగంలోకి వెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్ ఎయిర్ బేస్‌లు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయి. అణుబాంబులు బెదిరింపులు చెల్లవని పాక్‌ను హెచ్చరించాం. 193 దేశాల్లో 190 దేశాలు ఆపరేషన్ సిందూర్‌ని సమర్థించాయి. పాక్‌కు కేవలం మూడు దేశాలే అండగా నిలిచాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ మాత్రమే తప్పుపడుతోందని,స్వార్థ రాజకీయాల కోసం సైనికుల పరాక్రమాలను తక్కువ చేస్తోంది. తమ స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మోదీ మండిపడ్డారు.తద్వారా సైన్యం మనోస్థయిర్యాన్ని దెబ్బతీస్తున్నారు. మీడియా హెడ్‌లైన్లలో వచ్చేందుకు కొందరు నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు మీడియా హెడ్‌లైన్లలో ఉండొచ్చేమో గానీ.. ప్రజల మనస్సుల్ని గెలవలేరని అన్నారు. పాకిస్థాన్‌ను కాంగ్రెస్ వెనకేసుకురావడం దౌర్భాగ్యం. సర్జికల్ +టస్ట్రైక్స్ విషయంలోనూ కాంగ్రెస్ నేతలు ఇలాగే మాట్లాడారు. పైలట్ అభినందన్ పాక్‌కు చిక్కినప్పుడూ ఇలాగే మాట్లాడారు. పాక్ నుంచి అభినందన్‌ను మోదీ ఎలా తెస్తారో చూస్తామన్నారు. మేం ఆయన్ను సురక్షితంగా భారత్‌కు తీసుకొచ్చాం. విపక్షాల తీరు చూసి దేశమంతా నవ్వుకుంటోంది. భారత రక్షణ దళాల శక్తి, సామర్థ్యాలపై పూర్తి విశ్వాసం ఉంది.

# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ దోబూచులాట

(మొదటి పేజీ తరువాయి)

పలుకుతున్నాం. ఈ దేశాన్ని, సమాజాన్ని, ప్రజలను కాపాడగల శక్తి ఒక్క భారతీయ జనతా పార్టీదే. అందరం కలిసి దేశం కోసం, జాతి కోసం, రైతుల కోసం, ప్రజల కోసం పనిచేయాలి.

కమ్యూనిస్టు సిద్ధాంతం ఇప్పుడు పూర్తిగా విఫలమైంది. ప్రపంచ వ్యాప్తంగా వారు క్షీణించిపోతున్నారు. ఒకటిరెండు చోట్ల మాత్రమే గెలుస్తున్నారు.వెస్ట్ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాల్లో కూడా బిజెపి క్రమంగా బలపడుతోంది. అక్కడ బిజెపి సీట్లు గణనీయంగా పెరిగాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అందులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను జోడించే ప్రయత్నం చేస్తోంది. దీనిని బిజెపి వ్యతిరేకిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఈ రిజర్వేషన్ల బిల్లుకు బిజెపి భేషరతుగా మద్దతు తెలిపింది. కాంగ్రెస్ తెచ్చిన బిల్లులో న్యాయపరమైన లొసుగులు ఉన్నాయని ప్రజలకు అర్థమైందనే, దానిని షెడ్యూల్ 9లో చేర్చాలని కేంద్రాన్ని నిందిస్తూ తప్పుడు ప్రచారం చేస్తోంది. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఆ హామీల ద్వారా అధికారంలోకి వచ్చిందని గుర్తించుకోవాలి. అందుకే ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అందులో ఒక్కశాతం తగ్గినా బిజెపి ఊరుకోదు. కాంగ్రెస్ తీసుకొచ్చినది బీసీల రిజర్వేషన్ల బిల్లు కాదు - ముస్లింల రిజర్వేషన్ల బిల్లు.బిజెపి ముస్లింలకు వ్యతిరేకం కాదు. ఇప్పటికే ఈబీసీ కోటాలో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. అదనంగా తెలంగాణలో మరో 4 శాతం రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఈ అంశం కోర్టులో పరిష్కారం కోసం ఉంది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 50 సీట్లు బీసీలకు రిజర్వ్ చేసినా, అందులో 35 సీట్లు ముస్లింలు గెలిచారు. బీసీలకు కేటాయించిన సీట్లలో ఎంఐఎం పార్టీ అభ్యర్థులు గెలిచారు. దీంతో గౌడ్, యాదవ వంటి బీసీ సామాజిక వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగింది. ఇలా బీసీలను పదేపదే మోసం చేస్తూ వస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు 42 శాతం రిజర్వేషన్ల హామీ అమలు చేయలేకపోతున్న పరిస్థితిలో, బిజెపిపై, కేంద్ర ప్రభుత్వంపై నెపం వేయాలని చూస్తోంది. బీసీ రిజర్వేషన్ల విషయంలో తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌లో ఉన్న వివరాలను ఎందుకు ప్రజలకు వివరించడంలేదు?

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 19 నెలలు పూర్తయ్యాయి. కానీ బీసీలతో పాటు ఇతర అన్ని సామాజిక వర్గాలకు ఇచ్చిన అనేక హామీల్లో ఏ ఒక్కదాన్నీ కూడా అమలు చేయలేదు. రైతుబంధు బంద్ పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతుండటంతో కేవలం రెండు విడతలుగా రూ.6 వేల చొప్పున రైతుభరోసా నిధులను విడుదల చేసింది.

ఖమ్మం చుట్టూ నాలుగు జాతీయ రహదారులు, గ్రీన్ వేలు మంజూరు చేయడం ద్వారా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఖమ్మం అభివృద్ధికి కృషి చేసింది. ఖమ్మం నగర అభివృద్ధికి రూ.450 కోట్లు కేటాయించింది.రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎవరు నడుపుతున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది.దకాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పాదయాత్ర చేయలేని స్థితి. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర చేయాలని నిర్ణయించడమే దీనికి నిదర్శనం. ఇది ఖమ్మం బ్యాచ్, నల్లగొండ బ్యాచ్ అనే రెండు వర్గాలు ముఖ్యమంత్రిని పనిచేయనివ్వకపోవడమే కారణం. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారు.

తెలంగాణకు అవసరమైన యూరియాను మించి కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసింది. అయితే రాష్ట్రంలో షార్టేజ్ ఎందుకు జరుగుతోంది అనే విషయంపై విచారణ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. కాంగ్రెస్ పాలనలో ఎరువుల కొరతతో రైతులు ఎరువుల దుకాణాల ముందు గంటల తరబడి క్యూలైన్లలో నిల్చొనేవారు. అప్పట్లో పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సిన పరిస్థితి కూడా తలెత్తేది. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, యూరియా కొరత ఉండకుండా ప్రతి గ్రామానికి అందుబాటులో ఉండేలా నీమ్ కోటెడ్ యూరియాను పంపిణీ చేస్తోంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. రాంచందర్ రావుకు అవగాహన లేదని మాట్లాడుతున్నారు. అందుకే ఇక్కడ వాస్తవ లెక్కలు వెల్లడిస్తున్నాను. కనీసం ఇప్పటికైనా ఆయన తెలుసుకోవాలి.

రబీ సీజన్ కోసం తెలంగాణకు అవసరమైన యూరియా: 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కాగా.. కేంద్రం పంపిన యూరియా: 12.02 లక్షల మెట్రిక్ టన్నులు. ఇది అవసరానికి మించి తెలంగాణకు పంపిణీ చేసిన అదనపు యూరియా సరఫరా. అయినా కొరత ఎందుకు ఏర్పడుతోంది? ఎరువుల దుకాణాలను నియంత్రించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది.

కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఎరువులపై సబ్సిడీ పెంచుతోంది. 2024 వరకు సుమారు రూ.1.94 లక్షల కోట్లు సబ్సిడీ రూపంలో రైతులకు అందించింది. ఒక 45 కిలోల ఎరువు బస్తాపై వాస్తవ ధర: రూ.1690. కేంద్ర సబ్సిడీ: రూ.1423.50. రైతుకు లభించే ధర: కేవలం రూ.266.50 మాత్రమే. దీంతో రైతు చెల్లించేది కేవలం రూ.266.50 కాగా, కేంద్రం భరిస్తున్నది రూ.1423.50.

డీఏపీ ఎరువు వాస్తవ ధర: రూ.2445.55. కేంద్ర సబ్సిడీ: రూ.1095.55. రైతుకు అమ్మే గరిష్ఠ ధర: రూ.1350 మాత్రమే.రైతు రూ.1350 చెల్లిస్తే సరిపోతుంది. కేంద్రం రూ.1095.55 చెల్లిస్తోంది. అసలు ఖర్చు రూ.2445.55. ఈ లెక్కలు తప్పని నిరూపించగలిగితే నేను రాజీనామా చేస్తాను. లేకపోతే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన పదవికి రాజీనామా చేయాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతూ రైతులను తప్పుదారి పట్టిస్తోంది. యూరియా రాష్ట్రంలో బ్లాక్ మార్కెట్‌కు వెళ్ళడటానికి కారణం అదే. బిజెపి రైతుల పక్షాన నిలిచే పార్టీ. బీసీల పక్షాన పోరాటం చేసే పార్టీ. ప్రజల పక్షాన మాట్లాడే పార్టీ.

కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజావ్యతిరేక విధానాల పార్టీ. ప్రజలు గతంలో బీఆర్ఎస్‌ను తిరస్కరించారు. ఇప్పుడు కాంగ్రెస్‌ను తిరస్కరించేందుకు సిద్ధంగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించేందుకు ఎదురు చూస్తున్నారు. ఖమ్మంలో బిజెపి క్రమంగా బలపడుతోంది.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించబోతోంది. ఖమ్మం మున్సిపల్ చైర్మన్, మేయర్ పదవులనూ బిజెపియే గెలుచుకుంటుంది. జిల్లా పరిషత్‌లో ఎక్కువ ఎంపిటీసీలు బిజెపి గెలుస్తుంది.

ఖమ్మం జిల్లాలో ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ కోసం పనిచేసి, పార్టీ బలోపేతానికి కృషి చేసి, పార్టీని గెలిపించేందుకు శ్రమించాలి. ఖమ్మంలో భారతీయ జనతా పార్టీని గెలిపించి ప్రధాని నరేంద్ర మోదీ కి బహుమతిగా అందించాలి.

# అఖిలపక్షంకన్నా ఎన్నికల ప్రచారమే ముఖ్యమా?

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఖర్గే ప్రసంగం ముగిసిన వెంటనే స్పందించిన నడ్డా.. కాంగ్రెస్ అధ్యక్షుడు 'మానసిక సమతుల్యత' కోల్పోతున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

దీంతో నడ్డా చర్యలను తీవ్రంగా తప్పుపట్టిన విపక్షాలు క్షమాపణ చెప్పాలంటూ బల్లలు చరుస్తూ ఆందోళన చేపట్టాయి. అనంతరం ఖర్గే కూడా మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వంలో తాను గౌరవించే మంత్రుల్లో నడ్డా కూడా ఒకరని, అయినప్పటికీ తనపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. వెంటనే కేంద్ర మంత్రి నడ్డా స్పందిస్తూ.. ఇప్పటికే తన మాటలు వెనక్కి తీసుకున్నానని, క్షమాపణ కూడా చెప్పానని అన్నారు. నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఆదరణ ఉన్న నాయకుడు. అందుకు భాజపానే కాదు దేశం మొత్తం గర్విస్తోందని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. ఖర్గే మాత్రం ఆయన స్థాయిని పట్టించుకోకుండా అభ్యంతరకరంగా మాట్లాడారని విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షుడికి సుదీర్ఘ అనుభవం ఉన్నప్పటికీ తన పరిధిని దాటి ప్రధానిపై వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అవి ఆయన స్థాయికి తగినట్లు- లేవని, వాటిని రికార్డుల నుంచి తొలగించాల్సిన అవసరం ఉందని జేపీ నడ్డా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై ఉభయసభల్లో చర్చ జరుగుతుండగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభలో లేకపోవడాన్ని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే తప్పుపట్టారు. తామంతా అఖిల పక్ష సమావేశంలో పాల్గొంటే ఆయన బీహార్‌లో రాజకీయ ర్యాలీలో పాల్గొన్నారని అన్నారు. ఇంతటి క్లిష్ట సమయంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం అవసరమా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటయ్యాయ్యాయని ఖర్గే తెలిపారు. తమరు ప్రభుత్వ రంగ కార్ఖానాలు కాదు.. అబద్ధపు కార్ఖానాలు ఏర్పాటు- చేశారని అన్నారు. కీలకమైన అంశంపై పార్లమెంటు లో చర్చ జరుగుతుంటే ప్రధాని నరేంద్రమోదీ సభలో లేరని, కీలకమైన చర్చను వదిలేసి బిహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడి ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిందని తెలియజేశారు. పార్లమెంటుకు రాకుండా ఎన్నికల ప్రచారానికి వెళ్లడమే దేశభక్తి అవుతుందా? అని ప్రశ్నించారు. పార్లమెంటు- సమావేశాలు నిర్వహించాలని అడిగితే మోడీ స్పందించలేదని, ఘటన జరిగిన 3 నెలల తర్వాత పార్లమెంటులో చర్చ పెట్టారని మండిపడ్డారు. విపక్షాలు పాకిస్థాన్ కు మద్దతు ఇస్తున్నాయని అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అసత్యాలతో ఎక్కువకాలం ప్రజలను మభ్య పెట్టలేరని అన్నారు. తాము ఎప్పుడూ పాకిస్థాన్ కు మద్దతు ఇవ్వలేదని, ఇవ్వబోము అని చెప్పారు. కాంగ్రెస్ దేశాన్ని నిర్మించిన పార్టీ.. కాంగ్రెస్ కు చాలా చరిత్ర ఉందని కొనియాడారు. పహల్గాం ఘటనతో సంబంధం లేని అంశాలను లేవనెత్తుతున్నారని, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పోషిస్తోందని ధ్వజమెత్తారు. తాము మొదట నుంచి చెబుతున్నామని, ఉగ్రవాద సమస్య బిజెపి హయాంలో మూడింతలు అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదాల మూలాలు దెబ్బతీస్తున్నట్లు- కేంద్ర హోం మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్ పర్యటనలో చెప్పారని అన్నారు. పాక్ ఉగ్రవాదులు పహల్గాం వరకు ఎలా వచ్చారని, పహల్గాం దాడికి 3 రోజుల ముందు ప్రధాని జమ్మూ పర్యటన రద్దు చేసుకున్నారని ఎద్దేవ చేశారు. ప్రధాని పర్యటన రద్దు చేసుకుంటారని.. పర్యాటకులను ఎలా అనుమతించారని నిలదీశారు. పహల్గాం దాడి కచ్చితంగా భద్రతా వైఫల్యమని జమ్మూకశ్మీర్ లెప్టినెంట్ గవర్నర్ అన్నారని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. అన్నీ తన ఘనతగా చెప్పుకునే జవాబుదారీ మోడీ.. పహల్గాం ఘటనకు ఎందుకు బాధ్యత వహించరు? అని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. సైనికులు సాధించిన విజయాన్ని కూడా రాజకీయం చేయడం తగదని.. ఆపరేషన్ సిందూర్ లో భారత విజయంపై కాంగ్రెస్ కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించిందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు.

# నిండుకుండలా నాగార్జున సాగర్

(మొదటి పేజీ తరువాయి)

తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జున సాగర్ మనకు ఆధునిక దేవాలయం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 ఏళ్ల తర్వాత జులైలోనే నాగార్జున సాగర్ జలాశయం నిండిందని తెలియజేశారు. సాగర్ కు దివంగత ప్రధాని నెహ్రూ గాంధీ పునాది వేస్తే దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించిన గొప్ప ప్రాజెక్టు ఇది అని కొనియాడారు. సాగర్ కాలువల ద్వారా రెండు రాష్ట్రాల్లోని ప్రతీ ఎకరాకు నీరు చేరిందని, మన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి పండిందని ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని 22



లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు- వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు.

2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా, ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత వానాకాలం, యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు- నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు- ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

# పార్టీ కోసం కష్టపడి పనిచేయండి

### - మహిళా నాయకులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచన



**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 29(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ బి-బ్లాక్ అధ్యక్షురాలు పలుగుచెరువు మౌనిక నరేందర్, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు పూట్ట రమాదేవి మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ గుర్తిస్తుంది. మహిళా కాంగ్రెస్‌ను నియోజక వర్గంలో మరింత బలోపేతం చేయాలి అని సూచించారు. బి-బ్లాక్ అధ్యక్షురాలు పలుగుచెరువు మౌనిక నరేందర్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను అని తెలిపారు. ఆమెకు ఎమ్మెల్యే మాటలు నూతనోత్సాహాన్ని కలిగించాయని పేర్కొన్నారు.

## ఆలయం అభివృద్ధి కొరకు మూడు లక్షల రూపాయల ప్రొసీడింగ్స్ అందజేత

**కోరుట్ల, జూలై 29(వార్త వేదిక సూర్య):** కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర ఆలయ ఉత్తర ద్వారం అభివృద్ధి కొరకై మూడు లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు మంగళవారం రోజున గుమ్లాపూర్ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.మన రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజల యొక్క అభివృద్ధి, సంక్షేమమే, ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజవర్గ



కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావుకి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణ రావుకి వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బిసి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర సేవాసమితి 'సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీధిదీపాల సమస్యపై వెంటనే స్పందన

### - మార్కండేయనగర్‌లో కొత్త వైరింగ్ పనులు ప్రారంభం


### అధ్యక్షుడు వీడెం రమేష్ పర్యవేక్షణలో అభివృద్ధి పనులు

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 29(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వీడెం రమేష్ మరోసారి తన సేవా మనోభావాన్ని చాటుకున్నారు. గత 15 రోజులుగా కాలనీలో వీధిదీపాలు పని చేయకపోవడం వల్ల రాత్రివేళలు ప్రజలు చీకటిలో ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే స్పందించేలా చేశారు. కొత్త వైరింగ్ పనులు అధికారుల ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి, వాటిని వీడెం రమేష్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో ఏ చిన్న సమస్య అయినా నేను దాన్ని నా బాధ్యతగా భావిస్తాను. ప్రజలు తమ సమస్యలను నేరుగా చెప్పగలుగుతారు. అధికారులతో సంప్రదించి, త్వరితగతిన పరిష్కారం తీసుకురావడమే మా లక్ష్యం. మార్కండేయ నగర్ ప్రజలు ఈ చర్యలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, కాలనీలో ఇలాంటి సమస్యలు తక్షణమే పరిష్కారం కావడంలో అసోసియేషన్ పాత్రను కొనియాడారు.



## గూడూరు శ్రీనివాస్‌కు చేనేత కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని వినతి

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 29(వార్త వేదిక సూర్య):** గూడూరు శ్రీనివాస్‌ను చేనేత కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించాలని కోరుతూ చేనేత విభాగం తరపున మంగళవారం వినతి పత్రం సమర్పించారు. రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మస్నా



రవి కుమార్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. చేనేత రంగానికి గూడూరు శ్రీనివాస్ సేవలను గుర్తించి ఆయనకు ఈ కీలక పదవిని కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ వినతి పత్రం సమర్పణ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గాజుల భగవాన్ నేత, కోనంపేట నరసింహారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్, జనగాం జిల్లా అధ్యక్షుడు సామల పరమేశ్వర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఏల నరేందర్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లా వెంకటేష్ నేత, బాసాని కర్ణాకర్, కొంగర కర్ణశ్రీ, తిరందాస్ పరమేష్, బత్తుల సదానందం, మెరుగు శ్రీనివాస్, కోమటి నారాయణ, తిరందాస్ పరమేశ్వర్ నేత తదితరులు పాల్గొన్నారు.

## నాగ దేవత ఆలయంలో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్, జూలై 29(వార్త వేదిక సూర్య):** నాగుల చవితి సందర్భంగా సికింద్రాబాద్ లోని క్లాక్ టవర్ వద్ద ఉన్న శ్రీ మానస దేవి(నాగ దేవత) ఆలయంలో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల కుటుంబ సభ్యులతో కలిసి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం ఇచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పవిత్ర పర్వదినం అందరికి శాంతి, సమృద్ధి, ఆరోగ్యాన్ని తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు.



# స్థానిక నాయకులతో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ సమీక్ష సమావేశం

**పాలకుర్తి, జూలై 29(వార్త వేదిక సూర్య):** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కట్టుబడి ఉన్నారు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించేందుకు వ్యూహ రచన చేయడమే. గ్రామ స్థాయిలో పార్టీ బలాన్ని పెంపొందించేందుకు చేయవలసిన కార్యక్రమాలపై, మద్దతుదారుల సమీకరణపై, ప్రజలతో సంబంధాలను మెరుగుపరచడంపై చర్చ జరిగింది.

ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తి ప్రజలు స్థానిక ఎన్నికల్లో మరో అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నదే మా లక్ష్యం. మీకున్న నాయకత్వ నైపుణ్యాన్ని, ప్రజలతో మమేకమయ్యే విధానాన్ని ఉపయోగించి ప్రజల్లో విశ్వాసం పెంచాలి. మహిళలు ఎన్నికలలో కీలకపాత్ర పోషించాలి. మీ క్షేత్ర స్థాయి పని పార్టీ విజయానికి మూలసాధనం. మహిళల సమస్యలను, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల మధ్య చైతన్యం తీసుకురావాలి. యువతే మార్పుకు నాంది. మీలోని ఎనర్జీని



కాంగ్రెస్ పార్టీకి అంకితం చేస్తే పార్టీ పునఃస్థాపన సాధ్యం. ప్రతి ఓటరుని వ్యక్తిగతంగా కలుసుకుని పార్టీ విధానాలను వివరించాలి.

ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు బలోపేతం చేయడం
డోర్ టు డోర్ ప్రచారానికి కార్యాచరణ రూపకల్పన
సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని ముమ్మరం చేయడం
మహిళా మరియు యువజన విభాగాలకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించడం.. అవసరమైన రిసోర్సులు, నాయకత్వ మార్గదర్శనం అందించేం దుకు పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఝాన్సి రాజేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఈ సమీక్ష సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, మండల స్థాయిలో కాంగ్రెస్ శక్తిని గణనీయంగా పెంచిందని కార్యకర్తలు వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ఐదు లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### పదేళ్ల పాలనలో ప్రజలను మోసం చేసి రేషన్ కార్డులను రద్దు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

**మహేశ్వరం, జూలై 29(వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండు రంగా రెడ్డి, అందుగుల సత్యనారాయణ కందుకూరు మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మూల హనుమంత్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు సభావత్ గణేష్ నాయక్,ఎగ్గడి కృష్ణ వుండెల బాబురావు గోపిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి, మహేందర్ కుర్మా సుధాకర్ రెడ్డ,దుర్గ ప్రసాద్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందిని గత పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇయ్యక పోగా 10 లక్షలకు పైగా పాత కార్డులు రద్దు చేసి పేదలకు తీవ్ర అన్యాయం చేసి నిసిగ్గుగా నేడు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరు లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులు ఇచ్చామంటూ చిలుక పలుకులు పలుకుతాన్నారని అన్నారు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అందిన కాడికి దోచుకుందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఒకే



సారి 5 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తూ నూతన రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ప్రజా ప్రభుత్వం నిర్మాయించిందని అన్నారు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ప్రతి పేద కుటుంబానికి చేయూత నందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని వారు అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కప్పాటి పాండురంగా రెడ్డి,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, తెలిపారు ,

# ఆలయంలో పునరుద్ధరణ పనులు.. చెట్ల కొమ్మల తొలగింపు

### - ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపనకు సన్నాహాలు

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 29(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లిలోని ఆదర్శ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో పునరుద్ధరణ పనులు మొదలయ్యాయి.

ఆలయం ధ్వజస్తంభం చుట్టూ పెరిగిన చెట్ల కొమ్మలను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగించారు. ఈ పనుల వల్ల సూర్యకిరణాలు శివాలయం గర్భగుడిలోకి ప్రసరిస్తాయి. అలాగే, ధ్వజస్తంభ శిఖరం పునఃప్రతిష్ఠాపన కార్యక్రమానికి మార్గం సుగమం అవుతుంది. ధ్వజస్తంభ శిఖరాన్ని తిరిగి ప్రతిష్ఠాపించడం హిందూ ఆలయ సంప్రదాయంలో చాలా పవిత్రమైన ఘట్టం. ఇది ఆలయానికి దైవిక శక్తిని, పవిత్రతను చేకూరుస్తుందని భక్తులు విశ్వసిస్తారు.

ఈ ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపన పవిత్రమైన శ్రావణ మాసంలో జరగనుంది. శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ మాసంలో ఆలయాల్లో, ఇళ్లలో ప్రత్యేక పూజలు, వ్రతాలు జరుగుతాయి. ఈ శుభ మాసంలో పునఃప్రతిష్ఠాపన జరగడం ఆలయానికి, భక్తులకు





మరింత శుభదాయకం కానుంది.చెట్ల కొమ్మల తొలగింపుతో ఆలయ ప్రాంగణం విశాలంగా, పరిశుభ్రంగా మారింది. భక్తులు ఎలాంటి ఆటంకాలు లేకుండా రాబోయే కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఇది వీలు కల్పిస్తుంది. ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపన తేదీ, ఇతర కార్యక్రమాల వివరాలను ఆలయ కమిటీ త్వరలో వెల్లడించనుంది. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి లక్ష్మణ్, దాస బాలరాజ్, దసపతి రాజు, ఏర్వ కుమారస్వామి, అదేట్ల నరేష్, ఏంగళి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు నూతన వస్త్రాలు వితరణ



**తొర్రూర్, జూలై 29(వార్త వేదిక సూర్య):** డివిజన్ కేంద్రంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి వాసవి ప్రతిభా సంకల్ప కె సి జి ఎఫ్ వాసవియన్ బోడ సాయి సూర్యప్రకాష్ చీదర మహేష్ జన్మదిన సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేపట్టారు.

పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద ఉన్న లక్ష్మీ సాయి ఫర్టిలైజర్స్ ముందు వాసవి క్లబ్ అధ్యక్షులు ఆధ్వర్యంలో వారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అరటి పండ్లు నూతన వస్త్రాలు కార్మికులకు వితరణ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పి కిరణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి మరియు క్లబ్ సభ్యుడు శీతల మహేష్ జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని వారు ఇరువురు నూరు వసంతాలు జన్మదినాలు జరుపుకోవాలని ఆశిస్తున్నాను అని అన్నారు వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు కోశాధికారి గోపారపు నిరంజన్ చత్రపతి శివాజీ యూత్ జోన్ చైర్మన్ దాస సాయి తేజ సభ్యులు సరేష్ వెంకన్న శ్రీనివాస్ వాసవి వనిత క్లబ్ పూరో ప్రధాన కార్యదర్శి చీదర నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని మంత్రిని కోరిన కేఎల్ఆర్

- కందుకూర్ మండలంలోని ఇతర గ్రామాలను విలీనం చేయండి
- మంత్రి శ్రీధర్ బాబుతో కేఎల్ఆర్, మల్ రెడ్డి రంగారెడ్డి, కోదండరెడ్డి భేటీ

**మహేశ్వరం, జూలై 29(వార్త వేదిక సూర్య):** ఫోర్త్ సిటీలో కందుకూర్ మండలంలో ఇతర గ్రామాలు, మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి



రంగారెడ్డి, కోదండరెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ మినిస్టర్ క్వార్టర్స్ లో పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను శ్రీధర్ బాబుకు కేఎల్ఆర్, రంగారెడ్డి వివరించారు.

ఈ సందర్భంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీ జీవో సవరణ, మహేశ్వరం మండలం, కందుకూర్ మండలంలోని ఇతర గ్రామాలను కలిపే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ప్రజాప్రతినిధులు, మహేశ్వరం, కందుకూర్ మండల ప్రజల అభిప్రాయాలపై ప్రభుత్వం సానుకూల ధోరణితో ఉందని కాంగ్రెస్ పెద్దలు తెలిపారు.

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు

### పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్



**కోరుట్ల, జూలై 29(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈరోజు పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు. పలు వార్డులలో తడి చెత్త పొడి చెత్త హానికార చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని చెప్పారు. వానా కాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను జేసీబీతో తొలగించారు. కాలనీల్లో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించి శుభ్రం చేపించారు. రోడ్లపై అక్కడక్కడ నిలువ ఉన్న నీరుని తొలగించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్ ,అశోక్, జవాన్లు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## దివ్యబాల స్కూల్‌లో విద్యార్థి సంఘం ఎన్నికలు

**యాదాద్రి భువనగిరి, జూలై 29(వార్త వేదిక సూర్య):** స్థానిక దివ్య బాల హైస్కూల్లో యాజమాన్యం విద్యార్థి సంఘ ఎన్నికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ ముఖ్య అతిగా స్కూల్ ఫౌండర్ చైర్మన్ Rev ఫాదర్ కటా రాజులు పాల్గున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి అని తెలిపారు. స్కూల్ కరస్పాం డెంట్ చిన్నప్ప మాట్లాడుతు ప్రజా స్వామ్యంలో ఓటు చాల విలేవైనది అని విద్యార్థులు రాజకీయంగా ఎదగలి అని అన్నారు. ఈ కార్యక్రమంలొ ప్రిన్సిపాల్ సౌజన్య మట్లాడుతు ఎన్నికలు గెల్పుందిన విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చెయ్యాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలొ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గున్నారు

## ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**ఆత్మకూరు (ఎం), జూలై 29 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి




పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి కొప్పుల హరిదీప్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోడి రాజు, నాగయ్య,యాట వెంకటేష్, వెంకట్ రెడ్డి, లోడి రాజు, మంగ శ్రీను,సురేందర్,నర్సిరెడ్డి, ముత్తయ్య, స్వామి, లేనిన్, శ్రీశైలం, యాట ప్రవీణ్, నవీన్ రెడ్డి, సత్తిరెడ్డి, యాట మల్లికార్జున్,దండు నవీన్, ఉదేశ్, శశి, హరికృష్ణ, మత్యగిరి, మహేష్, రాఖీ, ముజీబ్, భాను, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయ బృందానికి డీఈవో సన్మానం

**మోత్కూరు జూలై 29 (వార్తా వేదిక సూర్య):** 2024 -2025 ఎస్ఎస్సి ఫలితాలను 88 మంది విద్యార్థులకు 88మంది ఉత్తీర్ణత సాధించిన పట్ల డీఈవో సత్యనారాయణ ఉపాధ్యాయులను, డీఈఓ సత్యనారాయణ




సన్మానించారు ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ జిల్లాలో మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఎస్.ఎస్.సి 541 మార్కులు ప్రథమ స్థానం నిలిచిందని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన ఉపాధ్యాయుల బృందానికి సిబ్బందిని అభినందించారు.2025-2026 విద్యా సంవత్సరంలో కూడా అంతకంటే మెరుగైన ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు తొౖర ఉప్పలయ్య, దేవినేని అరవిందరాయుడు, మౖరి జయశ్రీ, మేకల శశికుమార్, రాంప్రసాద్ , రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల గేటు బహుకరించిన ప్రవీణ్‌కు సన్మానం...

**మోత్కూరు జూలై 29 ( వార్త వేదిక సూర్య):** పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రక్షణ గోడ లేక విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గమనించి స్థానికుడు బూడిద అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఆ పాఠశాల పూర్వ విద్యార్థి బూడిద ప్రవీణ్ కుమార్ మంగళ వారం నాడు గేటును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల





ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మిర్యాల దామోదర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకునే విధంగా గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు ఈ పాఠశాలను బలోపతం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు దర్శనం వెంకన్న, ముక్కముల లింగములు, జి వెంకటేశ్వర్లు బండారు మల్లయ్య, వంగూరి యాదయ్య, కే.కవిత తిరుపతి, చిరుమర్తి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికారం రావాలంటే
# బహుజనులు ఏకం కావాలి

### బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి కత్తుల పరమేష్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 29(వార్త వేదిక సూర్య):** తరతరాలుగా అణచివేయబడ్డ దళిత బహుజనలో ఏకం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి కత్తుల పరమేష్ నారాయణపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తరతరాలుగా దొరల భూస్వాములు పెత్తందారి కబంధహస్తాల కింద నలిగిపోయిన దళిత బహుజనులు మేలుకొని ఏకతాటిపై ఉద్యమాలు నిర్వహించి రాజ్యాధి కారాన్ని కైవసం చేసుకోవాలని అన్నారు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు బహుజన్ పార్టీ ఎన్నికల బరిలో నిలబడి పోటీ చేయడం జరుగు తుందని తెలిపారు మన బతుకుల కోసం మన హక్కుల కోసం మన అభ్యర్థులను గెలిపించుకొని మన భవిష్యత్తును మనమే మార్చుకోగలిగే శక్తి సామర్థ్యం మన ఓట్ల ద్వారా అగ్రవర్ణాల ప్రజలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు అనంతరం నూతనంగా ఎన్నికైన మండల శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల గిరి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బహుజన్ సమాజ్ పార్టీ మండల శాఖ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తూ రాబోయే ఎన్నికలలో పార్టీగా గుర్తించిన అభ్యర్థులను గెలిపించడం కోసానికి శక్తివంతన లేకుండా కృషిచేసి అభ్యర్థుల పక్షాన నిలిచి గెలిపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు తరంగాల సుభాష్ చంద్రబోస్ పాల్గొని వారి అధ్యక్షులు జరిగింది.







ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడిగా గోసుకొండ రవి. చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గడ్డమీది బాబు. మును గోడు నియోజకవర్గ కోశాధికారి మాధవ రమేష్ .మునుగోడు కార్యదర్శి రాములు .చౌటుప్పల అధ్యక్షులు బాబు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## జీలుగు పచ్చి రొట్ట పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

**మోత్కూరు, జూలై 29 (వార్త వేదిక సూర్య):** మండలంలోని అనాజీపూరం గ్రామానికి చెందిన రైతు చుక్క వెంకటయ్య తన పొలంలో సాగు చేస్తున్న జీలుగ పచ్చిరొట్ట పంటను మంగళవారం నాడు వ్యవసాయ విస్తరణ అధికారి గోపీనాథ్ సందర్శించారు. పంట పరిస్థితిని పరిశీలించిన అనంతరం జీలుగను పూత రాకముందే భూమిలో కలిపి దున్నటం వల్ల పంట భూమికి సారం అందుతుందని గోపీనాథ్ తెలిపారు.

ఈ ప్రక్రియ వలన సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతుంది, మిత్ర పురుగులు అభివృద్ధి చెందుతాయని, తద్వారా భూమి ఆరోగ్యంగా మారటమే కాకుండా, చౌడు నేలలు కూడా సారవంతమైన నేలలుగా మారతాయని అని వివరించారు. ఈ సందర్భంగా రైతు వెంకటయ్య మాట్లా డుతూ, "జీలుగ పంట వల్ల నేల లోతుగా మెత్తబడుతుందని, .గతంలో చెరిపిన నేల ఇప్పుడు నమ్మకంగా పంటలను నిలబెట్టుకునే స్థాయికి వచ్చిందని చెప్పారు. వేగంగా కుళ్లిపోవడానికి సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎకరానికి 50 కిలోల చొప్పున వేసుకోవాలని అధికారి సూచించారు.ఇది భూమిలో



పోషకాలను ముట్టజెప్పే విధంగా పనిచేస్తుందని, తద్వారా తరువాతి పంటలకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఇలాంటి పచ్చిరొట్ట పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు.దీని వల్ల భవిష్యత్‌లో రైతులు ఖర్చులు తగ్గించుకుంటూ అధిక దిగుబడులు పొందగలుగుతారని అన్నారు.

# విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టాలి

### - కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి, జూలై 29(వార్త వేదిక సూర్య):** మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు కడుపు నిండా భోజనం పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.

మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో మద్యాన భోజనం పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం అందించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి విద్యార్థులకు భోజనం వడ్డించారు.ఈరోజు పాఠశాలకు ఎంతమంది విద్యార్థులు వచ్చారని, వారందరికీ సరిపోను భోజనం వంట చేశారా అని అడిగి తెలుసు కున్నారు. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా ఎన్ని అడ్మిషన్స్ వచ్చాయని



అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధముగా బోధించి వెనకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యార్థులను చదివించి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతం పొందేలా కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## ముఖం చూపితే చాలు.. పెన్షన్ అందుబాటులోకి...

**మోత్కూరు, జూలై 29 (వార్త వేదిక సూర్య):** వృధ్యాప్యం ఉండి పెన్షన్ పొందుతున్న వయోవృద్ధులకు ఇకపై వేలిముద్రలు, సంతకాలు లేకుండా ముఖం చూపితే



చాలు పెన్షన్ నేరుగా చేతిలోకి. మోత్కూరు సబ్ పోస్టాఫీసులో మంగళవారం నుండి పెన్షన్ పంపిణీకి ముఖ గుర్తింపు విధానం అమల్లోకి వచ్చింది. ఈ కొత్త పద్ధతిని స్థానిక సబ్ పోస్ట్‌మాస్టర్ రచ్చ రమేష్ మంగళవారనాడు ప్రారంభించి మాట్లాడుతూ మా పోస్ట్ ఆఫీస్ పరిధిలో మొత్తం 9,864 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని, కొత్త విధానం ద్వారా పెద్దలు, వికలాంగులు లాంటి వారు వేచి కూర్చోవాల్సిన అవసరం లేకుండా, తక్కువ సమయంలో పెన్షన్ పొందే అవకాశం ఏర్పడిందని అన్నారు. ఒకప్పుడు వేలు ముద్ర గుర్తింపు జాప్యం జరిగేదని, ఇప్పుడు కేవలం ముఖం చూపితే చాలు, చేతికి పెన్షన్ అందుతుందని తెలిపారు.

ఫేస్ ఆథెంటికేషన్ పద్ధతిలో లబ్ధిదారుల ముఖాన్ని స్కాన్ చేసి, ధృవీకరించిన అనంతరం పింఛన్ పంపిణీ కొనసాగుతుందని అన్నారు. ఈ నూతన విధానం పట్ల పెన్షన్ పొందుతున్న లబ్ధి దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఆయన వెంట మోత్కూరు బ్రాంచ్ పోస్టుమాస్టర్ (బీపీయం) రామ చంద్రయ్య పాల్గొన్నారు.

# సేయింట్ ఆన్స్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

**మోత్కూరు, జూలై 29 (వార్త వేదిక సూర్య):** పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల చైర్మన్ విజయ, జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు ఆ పాఠశాల లోని 6 నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు స్థానిక ఆర్.ఎం.పీ డాక్టర్ చంద్రమౌళి పరీక్ష నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ పసల మరియన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.









## బెస్ట్ యోగా టీచర్ సైదులుకి సన్మానం

**రామన్నపేట, జూలై 29(వార్త వేదిక సూర్య):** తెలంగాణ యోగ టీచర్ కో ఆర్డినేషన్ కమిటీ (టి వై టి టి సి) నుండి రామన్నపేట మండలం పరిధికి చెందిన రామన్నపేట కుమ్మరి సంఘం కన్వీనర్ బొడ్డుపల్లి సైదులు కి తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మా శాలివాహన కుమ్మరి సంఘానికి చెందిన బొడ్డుపల్లి సైదులుకు తెలంగాణ యోగ టీచర్ కోఆర్డినేషన్ కమిటీ నుండి బెస్ట్ యోగా టీచర్ అవార్డు అందుకున్నందుకు అతని అభినందిస్తూ ఇంకా మరెన్నో అవార్డులు తీసుకోవాలి అని తన భుజం తట్టి ప్రోత్సహించారు. తదనంతరం బొడ్డుపల్లి సైదులుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ , జిల్లా కార్యవర్గం గుమ్మడిల్లి భాస్కర్, తాడూరు ఆంజనేయులు డిసిఎం, బలరాం, తాడూరి సత్యనారాయణ, చిలువేరు తిరుమలేష్, చిట్టిమల్ల రవికుమార్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

**యాదాద్రి భువనగిరి, జూలై 28(వార్త వేదిక సూర్య):** శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో నాగుల పంచమి పర్వదినం పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరు రాజు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని అతి పురాతన దేవాలయం శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర స్వామి వారీ ఆలయంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ, కప్పగంతుల ప్రవీణ్ శర్మ, పుట్టపాక భీష్మ శర్మ, దర్గా, ఈ దేవేందర్ మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మునిపంపుల హై స్కూల్‌కు ఐరన్ గ్యాస్‌స్టవ్ ప్రదానం

**రామన్నపేట, జూలై 29(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని మునిపంపుల ఉన్నత పాఠశాలకు మంగళ వారం సేవాభారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో సంస్థ పోషకులు మన్నె పద్మారెడ్డి 2 - బర్నర్ ఐరన్ గ్యాస్ స్టవ్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ పద్మారెడ్డి వంటి దాతలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవుతూ, వంట చేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులు



గమనించి కోరగానే గ్యాస్ పొయ్యి అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా మన్నె పద్మారెడ్డి ని పాఠశాల తరపున సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మాజీ సర్పంచ్ కట్టా యాదయ్య, మిర్యాల శ్యాంసుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.









## ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి

**మోటకొండూరు, జూలై 29(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం కాటేపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గంధమల్ల గౌరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 /- రూ,, ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వై యస్ ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో కాటేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పడమటి రాంరెడ్డి, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధమల్ల నరసింహ,పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్,మరియు పచ్చిమట్ల మహేష్ కుమార్ గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల మాధవి బాబు , ఎమ్మె కృష్ణ, పచ్చిమట్ల రాజు గౌడ్,గంధమల్ల శ్రీను,వల్లలా వెంకటేశ్, నాగరాజు,ఇమ్మడి నవీన్ నాయకులు మరియు కుంటుబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

## ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి, జూలై 29(వార్త వేదిక సూర్య):**
ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని ,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ





చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పీ.హెచ్.సీని సందర్శించి ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్‌తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రి లోని అన్ని రూమ్ లని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి జబ్బు నయమయ్యేందుకు మందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

అన్ని రకాల మందులు, వాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్పుటం టెస్ట్ తీసుకోవడానికి టెక్నీషియన్స్ లేక ఇబ్బంది భువనగిరి ఆసుపత్రికి పంపవలసి ఉంటుందని వైద్యులు కలెక్టర్ తెలియజేయడంతో వెంటనే డి.ఎం.ఎచ్.ఓ.తో మాట్లాడి వెంటనే టెక్నీషియన్ తీసుకోవాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారాన్ని అందివ్వాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదగిరిగుట్ట, జూలై 29(వార్త వేదిక సూర్య):**
మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు కడుపు నిండా భోజనం పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ







సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో మద్యాన భోజనం పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం అందించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి విద్యార్థులకు భోజనం వడ్డించారు.

ఈరోజు పాఠశాలకు ఎంతమంది విద్యార్థులు వచ్చారని, వారందరికీ సరిపోను భోజనం వంట చేశారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా ఎన్ని అడ్మిషన్స్ వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధముగా బోధించి వెనకబడిన సబ్జెక్టుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యార్థులను చదివించి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతం పొందేలా కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులు చదువులలో రాణించాలి

**- డి.ఈ.ఓ. సత్యనారాయణ**

**మోత్కూరు, జూలై 29(వార్త వేదిక సూర్య):**
ప్రైవేట్ పాఠశాలలో కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని డి.ఈ. ఓ. సత్యనారాయణ అన్నారు. మంగళవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఆ పాఠశాలలో చేరిన విద్యార్థి, తల్లిదండ్రులకు సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయాల అనుగుణంగా అనుసరించాలని విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చి తమ చదువులను కొనసాగించాలని ఏదైనా సబ్జెక్ట్ లు అర్థం కాకుంటే ఉపాధ్యాయులను గట్టిగా అడగవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు 75 శాతం పైగా పాఠశాలకు హాజరై ప్రతినిత్యం విద్యార్థి తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండి ఉన్నా చదువు రాకుంటే గల్లా పట్టి అడగవచ్చునని ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ రెడ్డి సవాల్ చేస్తుంటే ఈ పాఠశాల విద్యార్థులపై ఎంత మనమ మమకారం ఉందో దీనిని బట్టి పాఠశాల పనితీరుపై అర్థమవుతుందని తెలిపారు. ఈ పాఠశాలను వివిధ వర్గాల, పూర్వ విద్యార్థుల సహకారంతో అభివృద్ధి చేపట్టిన హెచ్.ఎం. గోపాల్ రెడ్డిని డిఇఓ అభినందించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ రవీంద్ర రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు గురువులు చెప్పిన విషయం క్రమశిక్షణగా వినాలన్నారు. సెల్ ఫోన్ , టీవీ, యూట్యూబ్ ఛానల్ లకు విద్యార్థులను దూరంగా ఉండేలా చేయాలని విద్యార్థి తల్లిదండ్రులను కోరారు.

ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులు ప్రతిరోజు కనీసం 30 నిమిషాల, గంట కేటాయించి విద్యార్థి పర్యవేక్షణ ఉన్నప్పుడే విద్యార్థి




భవిష్యత్ ఎదుగుతుందన్నారు. మనిషి మారాలంటే అక్షరమే ఆస్తిగా నిలబడుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో లక్షలు వంచించి ఫీజులు చెల్లిస్తే అక్కడ ఉపాధ్యా యులను ఆర్హతలేని వారిని నియమిస్తూ భోజనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలను అందిస్తున్నాయని అందుకు మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనే ఉదాహరణని పేర్కొన్నారు 2024 -25 ఎస్ఎస్సి విద్యార్థులు 88 మందికి 88 మంది . 100% ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డిని, ఉపాధ్యాయ బృందాన్ని రవీందర్రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ , ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి యశ్వంత్ మార్చి పాటను పలువురిని ఆకట్టుకున్నాయి. .

**డాక్టర్ కోక బి.ఆర్.ఫౌండేషన్ సహకారంతో..**

విద్యార్థుల తల్లిదండ్రులకు ఆత్మీయ సన్మానం. . ఈ ఏడాది 2025-26 విద్యా సంవత్సరంలో 180 మంది విద్యార్థులు నూతనంగా పాఠశాలలో చేరిన సందర్భంగా వారి తల్లిదండ్రులకు ఆత్మీయ సన్మానం కార్యక్రమాన్ని ఆ పాఠశాల నిర్వాకులు ఏర్పాటు చేయగా



అందుకు డాక్టర్ కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం విద్యార్థి తల్లిదండ్రులందరికీ శాలువాలు బహుకరించారు.శాలువాలు బహుకరించిన భిక్షంను ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి అభినందించారు.

# జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటాం

**- గంగిడి మనోహర్ రెడ్డి, బిజెపి**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 29(వార్త వేదిక సూర్య):**
భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్ లో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెంది,ప్రజలలో పూర్తిగా వ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీ గత 20 నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ ఆ నెపాన్ని బీజేపీ మీద నెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన అన్నారు బిజెపి పూర్తిగా బీసీల పక్షపాతి అని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఒక బీసీని ప్రధానమంత్రిగా చేసిన పార్టీ అని,రాష్ట్రపతిని చేసే అవకాశం వచ్చిన రెండుసార్లు ఎస్సీ, ఎస్టీలను రాష్ట్రపతిగా చేసిన పార్టీ అని కేంద్ర క్యాబినెట్లో 65% ఎస్సీ ఎస్టీ బీసీలను కేంద్ర మంత్రులుగా చేసిన పార్టీ అని ఈ




సందర్భంగా ఆయన గుర్తు చేశారు,తెలంగాణ రాష్టంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో కేవలం ఇద్దరంటే ఇద్దరే బీసీలను మంత్రులుగా చేసిన బీసీ ద్రోహుల పార్టీ కాంగ్రెస్ అని ఆయన అన్నారు ఇవాళ రాజు గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలోని కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నారాయణపురం మండలంలోని అత్యధిక ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకుని ఎంపీపీని కైవసం చేసుకుంటామని జెడ్పిటిసిని కూడా గెలుచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి రమణ గోని శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చుబోయిన దేవేందర్ యాదవ్, ఓబిసిరాష్ట్ర మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,భాస్కర నరసింహ మండల ప్రధాన కార్యదర్శిలు బండమీది కిరణ్, చిలువేరు వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి, కట్కూరి లక్ష్మి వెంకటేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్, కార్యదర్శిలు జక్కర్తి నరసింహ మర్రి లక్ష్మీనరసింహ, కోడూరు బీరప్ప,జర్పుల వినోద్ కుమార్ జిల్లా నాయకులు జక్కర్తి బిక్షపతి నందగిరి జగత్ కుమార్, ఆత్కూరి రాములు,సురపల్లి జవహర్ ఉష్కాగుల గిరిబాబు సంగిశెట్టి లక్ష్మీనారాయణ హాథీరాం నాయక్ సుర్వి లింగస్వామి గౌడ్ ఎలిమినేటి రాజేందర్ రెడ్డి రాజేందర్ నాయక్ బాలు నాయక్ సుర్వి నరేష్ గౌడ్, గుండు లింగస్వామి గౌడ్ శక్తి కేంద్రాల ప్రబారీలు, ప్రముఖ్‌లు బూత్ అధ్యక్ష,కార్యదర్శులు వివిధ మోర్చాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బునాది కాల్వ పనులను వేగంగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి జూలై 29 (వార్త వేదిక సూర్య):**
భూ సేకరణ తొందరగా పూర్తి చేస్తే బునాది గాని కాల్వ పనుల ను పూర్తిచేద్దామ ని రాష్ట్ర భారీ నీటిపారుదల , పౌర సరఫరాల ఆహార శాఖ మంత్రి నల్ల మాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో, రాష్ట్ర షెడ్యూల్ కులాల తెగల మైనార్టీ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ అడ్లూరి లక్ష్మణ్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లతో కలసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భూ సేకరణకు ఖర్చు ఎంతైనా ఇరిగేషన్ శాఖ నుంచి నిధులను విడుదల చేస్తామని అన్నారు.బు నాది గాని కాలువ, ధర్మారెడ్డి పల్లి , పిలాయిపల్లి కాల్వ పనులను ఆధునీకరించినందుకు నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

ఆలేరులో గంధ మల్ల ప్రాజెక్టుకు 500 కోట్లతో శంకుస్థాపన చేశామని గుర్తు చేశారు. మూడున్నర సంవత్సరాల్లో భువనగిరి నియోజకవర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాడని, ఆయనకు అండగా నేనున్నానని ఆయన హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇరిగేషన్ శాఖలో ఉన్న ప్రతి పనిని పూర్తి చేస్తానని తెలిపారు. రేషన్ కార్డు ప్రక్రియ నిరంతర ప్రక్రియని , అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు . ప్రపంచ చారిత్రాత్మక ప్రఖ్యాతి పొందిన భూదాన్ పోచంపల్లికి రావడం చాలా సంతోషంగా ఉందని , భువనగిరి తో మూడు దశాబ్దాల అనుబంధం ఉందని తెలిపారు .

కాంగ్రెస్ వచ్చాక 7 లక్షల పైన కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా రాష్ట్రాన్ని శాసించే జిల్లా అని వరుసగా ఏడుసార్లు ఎమ్మెల్యే నేను గెలవడం జరిగిందని



తెలిపారు.

జిల్లా ఇన్చార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ గొప్ప ప్రాజెక్ట్ అని , ఈరోజు గేటును ఓపెన్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని, రాజకీయాలకతీతంగా రేషన్ కార్డులు ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు 60 వేల ఉద్యోగాలు , 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 గ్యాస్ అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ హయాంలోని ఇందిర ఇండ్లు రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని , దేశంలోని తెలంగాణ రాష్టంలో సన్న బియ్యం ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు . అలీ నగర్ ఫీడర్ ఛానల్ కు నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు . ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ అలీ నగర్ ఛానల్ కు నిధులు మంజూరు కే కృషి చేస్తానని అన్నారు .

**కార్యకర్తలు నిరుత్సాహం :**

రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సన్మానించేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు పోటీపడ్డారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పార్టీ శ్రేణులు పోలీసులకు వాగ్వాదం జరిగింది . దీంతో కార్యకర్తలు నిరుత్సానికి గురయ్యారు. వారిని పంపించారు మమ్మల్ని పోనివ్వడం లేదంటూ మంత్రిగారిని మేము సన్మానిస్తామని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి తెలపడంతో మంత్రిని సన్మానించేందుకు స్టేజ్ మీదకి పార్టీ శ్రేణులను నాయకులను ఆహ్వానించారు .

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, సివిల్ సప్లై ముఖ్య కార్యదర్శి డిఎస్ చౌహన్, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి , తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ , నాయకులు తడక వెంకటేష్, కళ్లెం రాఘవరెడ్డి, సామ మోహన్ రెడ్డి , మరి నర్సింహారెడ్డి, తడక రమేష్, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి , కాసుల అంజయ్య, మన్నెం వెంకట్ రెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి , సుర్వి వెంకటేష్ , అంజిరెడ్డి , లాలయ్య ,మెరుగు శశికళ తదితరులు పాల్గొన్నారు .

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

- పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉండాలని ప్రభుత్వ లక్ష్యం
- ఇందిరమ్మ రాజ్యంలో అందరూ అభివృద్ధి చెందాలి.
- యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ భూధాన్ పోచంపల్లి లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.

**(యాదాద్రి భువనగిరి స్టేట్ బ్యూరో) వార్తా వేదిక సూర్య జూలై 29**
రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

మంగళవారం రోజు భువనగిరి నియోజకవర్గ పరిధిలోని పోచంపల్లి మండల కేంద్రంలోనీ బాలాజీ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి మాట్లడుతూ అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతినెల ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ,తాము దారిద్ర రేఖకు దిగువనున్న అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించి రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు . రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని గతంలో భువనగిరి నియోజకవర్గంలోని 70,265 కార్డులు ఉండేవని కొత్తగా 6166 కార్డులు ఇచ్చామని తెలిపారు.రేషన్ కార్డ్ యూనిట్స్ 19164, నెంబర్ ఆడిషన్స్ 22034, మొత్తం యూనిట్స్ 41198 అని తెలిపారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.భూనాది కాల్వ, ధర్మారెడ్డి కాల్వ, పిల్లాయిపల్లి కాల్వ పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా మిగిలిపోయిన కాలువలకు



భూసేకరణ ఎంత త్వరగా చేస్తే అంత త్వరగా నిధులు అందించడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని అన్నారు.

జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం 10 ఏండ్ల పాటు పేద వారి పై దృష్టి పెట్టలేదని ప్రజాపాలన పేదల ప్రభుత్వం వచ్చాక ప్రతి పేద వారు కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో నూతన రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుకు నెలకు 6 కిలోల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతున్నాయని అన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వడమే లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు.

భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని , ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి ఏ బియ్యంతో అయితే తింటున్నారో అదే విధంగా ప్రతి పేద ప్రజలు కడుపునిండా అన్నం




తినాలని దృడ సంకల్పనతో గొప్ప కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.భారతదేశంలోనే ఏ రాష్టంలో లేని విధంగా తెలంగాణ రాష్టం ప్రజాపాలనలో బాగంగా పేదలు, రైతులు,పై ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తూ అన్ని సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తుందన్నారు.

జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ....అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఇది నిరంతర ప్రక్రియ ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.రేషన్ కార్డు అనేది ఒక కల తదనగుణంగా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఇంకను ఎవరైనా అప్లై చేసుకోతే మీ సేవ ద్వారా అప్లై చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం అందిస్తున్న సకల సదుపాయాలు, విద్యా బోధనపై నమ్మకం పెరిగిందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు.

అనంతరం అర్హులైన లబ్ధిదారులకు మంత్రుల చేతి మీదగా రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్. చౌహన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పర్యటన

దేవరకొండ, జూలై 29(వార్త వేదిక సూర్య): ఉదయం 9:30 గంటలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మోడల్ స్కూల్ మరియు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేస్తారు. ఉదయం10:15 గంటలకు డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు సాగునీరు విడుదల కార్యక్రమంలో రైతులతో కలిసి పాల్గొంటారు. ఉదయం 11:00 గంటలకు డిండి మండల కేంద్రంలోని వి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12:30 గంటలకు దేవరకొండ పట్టణంలోని



వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:00 గంటలకు చింతపల్లి మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఎమ్మెల్యే క్యాంపు వర్గాలు తెలిపారు

## కట్టంగూర్‌లో నూతన రేషన్ కార్డుల పంపిణీ

నల్లగొండ,జూలై 29(వార్త వేదిక సూర్య): కట్టంగూర్ మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్ టి సంక్షేమ శాఖ నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌లతో కలసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో చనిపోయిన పిల్లి బుచ్చయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కె.ఎం.పి హెల్పింగ్ హ్యాండ్ సోసైటీ

దేవరకొండ, జూలై 29(వార్త వేదిక సూర్య):
కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్త బావి గ్రామానికి చెందిన పిల్లి బుచ్చయ్య అనే వ్యక్తి గత కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్నాడు. సోమవారం రాత్రి గుండెపోటు రావడంతో దేవరకొండ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే



మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న కే.ఎం.పి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ వారు తమ వంతుగా కుటుంబ పెద్దను కోల్పోయి నందున బుచ్చయ్య కుటుంబానికి పదివేల(10000) రూపాయల ఆర్థిక సహాయం యాన్ని అందించడం జరిగింది. కార్యక్రమంలో ఏరుకొండ రాము, మాజీ ఎంపిటిసిలు రమావత్ రాజు, పిల్లి రామస్వామి తదితరులు ఉన్నారు.

## చిట్యాల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులుగా అంశాల అనిల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక

చిట్యాల, జూలై 29(వార్త వేదిక సూర్య):
చిట్యాల పట్టణంలో మంగళవారం రోజు జరిగిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల మండల కమిటీ చిట్యాలలో జరిగిన సమావేశంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల మండల అధ్యక్షునిగా అంశాల అనిల్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం



జిల్లా నాయకులు చికిలం మెట్ల అశోక్. అమరోజు వెంకటేశం. గోవర్ధన్. జంపాల వెంకన్న. వావిళ్ళ కృష్ణయ్య. అంశాల హరినాథ్. అంశాల పాండు. కానుగుల నవీన్. చికిలం మెట్ల రాజశేఖర్ పాల్గొన్నారు.అనంతరం చిట్యాల తాసిల్దార్ కి నాయి నాయి బ్రాహ్మణలు తప్ప ఇతర మతస్తులకు కులస్తులకు హెయిర్ కటింగ్ సెలూన్ లు ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అంశాల అనిల్ మాట్లాడుతూ అనదిగా కులవృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న నాయి బ్రాహ్మణుల వృత్తిని ఇతర మతస్తులు కులస్తులు చేసుకోవచ్చని ప్రభుత్వం జీవోని చేయడం ద్వారా వేలాది కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ ప్రభుత్వం జీవోను రద్దుచేసి కేవలం నాయి బ్రాహ్మణులకు ఈ వృత్తిని కొనసాగించే విధంగా జీవోని తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# 6వ రోజు కొనసాగుతున్న యువ చైతన్య సైకిల్ యాత్ర

**యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**డ్రగ్స్ గంజాయి & ఆన్లైన్ బెట్టింగ్లను నిర్మూలించాలి.**

**యువ చైతన్య సైకిల్ యాత్ర టీం లీడర్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్**

నల్లగొండ,జూలై 29(వార్త వేదిక సూర్య):
నేడు సమాజంలో డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలు, మద్యపానం వల్ల యువత చెడు వ్యసనాల బారినపడి తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని, డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. డ్రగ్స్ గంజాయి నిర్మూలన, ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు రద్దు చేయాలని, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువ చైతన్య సైకిల్ యాత్ర 06 వ రోజు నల్గొండ లో పలు కళశాలలో జరిగిన సభ లో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల పల్లెల్లో డ్రగ్స్ గంజాయి యువతను చెడు మార్గంలో పట్టిస్తుందని అన్నారు. డ్రగ్స్ గంజాయి బారిన పడుతున్న యువత సామాజిక బాధ్యతలు మరిచిపోయి అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. పాలక ప్రభుత్వాలు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ యువతను డ్రగ్స్ గంజాయి మత్తులో మద్యం మత్తులో ముంచుతున్నారని విమర్శించారు. డ్రగ్స్ గంజాయి నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వం పోలీసు యంత్రాంగంతో పాటు ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు .కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి యాడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది



ఇప్పటివరకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించడం లేదు కేవలం కొన్ని లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసింది.నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోగా నిరుద్యోగ యువతను మతం మత్తులో కులం మత్తులో డ్రగ్స్ గంజాయి మత్తులో ఉండేలా పాలన సాగిస్తుంది. యువతను తమ ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటుంది. యువత నేడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సామాజిక చైతన్యంతో సమాజాభివృద్ధికి పాటుపడాలి. రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్ గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోయింది లక్షల మంది విద్యార్థి నిరుద్యోగ యువత డ్రగ్స్ గంజాయి బారినపడి తమ యవ్వనాన్ని కోల్పోతున్నారు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.యువ చైతన్య సైకిల్ యాత్ర టీం మేనేజర్ డి వై ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ మాట్లాడుతూ, ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల మూలంగా లక్షల రూపాయలు అప్పుల పాలై జీవితాలను కోల్పోతున్న పరిస్థితి. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లపై రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణ పెట్టాలి వాటిని నిర్మూలించాలి ఆన్లైన్ బెట్టింగ్ యాప్ వెబ్సైట్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నకిరేకల్ లో ప్రారంభమైన సైకిల్ యాత్ర అన్ని నియోజకవర్గం తిరుగుతూ మిర్యాలగూడ లో ఆగస్టు 2 న ముగుస్తుంది, యాత్రకు జేవీవి రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు భీమా గాని గణేష్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో బృందం సభ్యులు గుండాల నరేష్, వడ్డగాని మహేష్, పాలాది కార్తీక్, పోకల శశిధర్, సుకుమార్, పగిళ్ల సాయి తేజ, రాజేష్, కిరణ్, వేణు,జాల ఆంజనేయులు, రఘువరన్, గోపి,నరేష్ పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పరిరక్షణ కోసం ఉద్యమించాలి

**ఎస్ బాలరాజు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

నల్లగొండ,జూలై 29(వార్త వేదిక సూర్య):
ఏఐటియూసి అనుబంధ సివిల్ సప్లై హామాలి వర్కర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా సమావేశం మంగళవారం ఏఐటియూసి జిల్లా కార్యాలయం లో బి మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అన్నారు. సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను కుదించి, కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు చెప్పిన ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్యల వారధిగా ఉంటూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర వస్తువులను సరఫరా చేస్తున్న కార్మికులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని వారు అన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా కూలి రేట్లు లేవనీ, హమాలీలను




ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఉజ్జినీ రత్నాకర్ రావు మాట్లాడుతూ, దేశంలోని హమాలి కార్మికులకు సమగ్ర చట్టం లేకపోవడం వల్ల రక్షణ కరువై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. హామాలిలకు ప్రమాద బీమా 10 లక్షల కల్పించాలని, నూతన గోదాంలను నిర్మించాలని ఆయన కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ప్రజలకు బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులు కూడా సివిల్ సప్లై ద్వారా అందివ్వాలని కోరారు.

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా మార్చి వేస్తూ పెట్టుబడిదాలకు అనుకూలంగా చేస్తున్నారని ఆరోపించారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని హక్కుల సాధన కోసం హమాలి కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సివిల్ సప్లై హామాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ వెంకన్న, ఉపాధ్యక్షులు బి మహేష్, నాగరాజు, అశోక్, కృష్ణయ్య, రఘు, శ్రీనివాసులు, రవి, శ్రీశైలం, రమేష్, శివ, ధర్మతేజ,లింగం, నాగార్జున, లింగస్వామి, గోపి బాలస్వామి, కే శ్రీను,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలనే బీఆర్ఎస్‌లో చేర్చుకుని బూటకపు ప్రకటనలు...

**కాంగ్రెస్ పార్టీ నుంచి బి ఆర్ ఎస్ పార్టీలో చేరికలంటూ నిన్న పత్రికల్లో వచ్చిన వార్తలను ఖండించిన కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి**

దేవరకొండ, జూలై 29(వార్త వేదిక సూర్య):
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాలసీతలికరణ కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ బి ఆర్ఎస్ వాళ్లే కార్యకర్తలను వాళ్లే చేర్చుకొని కాంగ్రెస్ పార్టీ నుంచి చేరారని అనడం వాళ్ళ అవివేకానికి నిదర్శనం అన్నారు. ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉండి బిఆర్ఎస్లోకి తిరిగి చేసిన వారితో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు

నలుగురు చేరితే 200 మంది చేరాలని చెప్పుకునే దౌర్భాగ్య స్థితిలో బి ఆర్ ఎస్ పార్టీ ఉంది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కానీ వారిని కాంగ్రెస్ పార్టీకి అంటగట్టడం బిఆర్ఎస్ పార్టీ అనడం సరైన కాదని వారు అన్నారు. స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న సమ యంలో దిక్కుతోచగా బీఆర్ఎస్ కార్యకర్తలే బీఆర్ఎస్‌లో చేరినట్టు బూటకపు ప్రకటనలు..10 ఏళ్ల పాలనలో కొండమల్లేపల్లి మండల ప్రజలకు తీరని అన్యాయం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ..

18 నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలకు ఉచిత బస్సు రైతు రుణమాఫీ రైతు భరోసా ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి 10 లక్షల పెంపు సన్నం



బియ్యం పంపిణీ. కొండమల్లేపల్లి మండలంలో 14058 రైతులకు రుణమాఫీ జరిగింది అక్షరాలలో 15 కోట్ల 60 లక్షల 76,546/–

గత 10 ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని దుస్థితి మల్లెపల్లి మండలంలో నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్తగా 1395 నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది.

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు కసరత్తు జరుగుతుంది . మీ 10 ఏళ్ల పాలనలో పెండ్లిపాకల ప్రాజెక్టును పట్టించుకోని పాలన మీది. పాత టెండర్లను రద్దుచేసి కొత్త టెండర్లను నూతన ప్రభుత్వం పిలువ బోతుంది. అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్కీ దాస్ మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది సెట్టి సుధాకర్ మాజీ ఎంపీటీసీ రాణి రాజు నాయక్ సైదా నాయక్ యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంజుల రవి రేకుల సురేష్ ఇస్లావత్ సురేష్ కిషన్ విటల్ నాగేష్ చందు సైదులు శ్రీధర్ కిషన్ రమేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బీసీలకు కాంగ్రెస్ వెన్నుపోటు - ఆఖరి డ్రామాగా ఆర్డినెన్స్

**చట్టపరంగా చెల్లుబాటు కాదని తెలిసి దులిపేసుకునే ప్రయత్నం.**

**స్థానిక సంస్థల్లో గెలుపు కోసమే బీసీలతో చర్చలు బి.ఎస్.పి చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య**

దేవరకొండ, జూలై 29(వార్త వేదిక సూర్య):
42% రిజర్వేషన్ కోటా విషయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను నమ్మించి గొంతు కోస్తుందని బి ఎస్ పి పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య అన్నారు. మంగళవారం నాడు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 42% రిజర్వేషన్ కోటా విషయంలో చట్టబద్ధత కల్పించకుండా కేవలం ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం బీసీలను మోసం చేయడమే అవుతుంది అన్నారు.

ఆర్డినెన్స్ ద్వారా సమస్య పరిష్కారం అయితే అసెంబ్లీ తీర్మానం ఎందుకు చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు



విద్యా, ఉద్యోగాలతో పాటు అసెంబ్లీ మరియు పార్లమెంటులో 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 42% బీసీ రిజర్వేషన్లను షెడ్యూల్ 9లో చేర్చేలాగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు.

అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు 42 శాతం బీసీ రిజర్వేషన్లు షెడ్యూల్ 9 లో చేర్చలేము అన్న మాటలను ముదిగొండ మొగులయ్య తీవ్రంగా వ్యతిరేకించారు బీసీ రిజర్వేషన్లు అమలు చేయలేనప్పుడు ఈ డబుల్ ఎస్ రిజర్వేషన్లు ఎలా అమలు చేశారని ప్రశ్నించారు 10 శాతం లేని అగ్రవర్ణాలకి 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు 50% నీకి పైగా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వరు అని నిలదీశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఎస్సీ ఎస్టీ బీసీ లను ఓట్ల కోసం వాడుకోవడం తప్ప వాళ్లకు ఎలాంటి మేలు చేయవని ఆరోపించారు. బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ లు అభివృద్ధి చెందాలంటే కేవలం బి.ఎస్.పి తోనే సాధ్యమని, గత శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో బీసీలకు 70 సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బి.ఎస్.పి మాత్రమే అని గుర్తు చేశారు. ఇప్పటికైనా బహుజన వర్గాలు మేల్కొని వాళ్ళ అభివృద్ధి కోసం సంఘటితమై రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ నాయకులు గాలి ప్రకాష్ చింతపల్లి మండల నాయకులు రామావత్ రమేష్ నాయక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో పట్టుపడ్డ ముగ్గురు నిందితులు రిమాండ్

**నిందితుల వద్ద నుండి సుమారు (30 వేల విలువ గల) 1.21 కేజీల గంజాయి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం**

నల్లగొండ,జూలై 29(వార్త వేదిక సూర్య):
నిందితులు తల్లమల్ల శివ శంకర్ మరియు భక్తుల శబరి గిరీష్ లు రాజస్థాన్లోని వివేకనంద గ్లోబల్ యూనివర్సిటీ లో అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేశారు. అదే సమయంలో ఇద్దరు గంజాయికి అలవాటుపడ్డారు. నిందితుడు తల్లమల్ల శివ శంకర్ మరియు యాస భాను ప్రకాశ్ రెడ్డి లు ఇంటర్మీడియట్ నుండి స్నేహితులు. నిందితుడు శివశంకర్ తనకి గంజాయి అవసరం ఉన్నప్పుడల్లా అతని స్నేహితులైన శబరి గిరీష్ మరియు భాను ప్రకాష్ నుండి తీసుకొని వాడుకునేవాడు. శబరి గిరీష్ హైదరాబాద్ లోని ఫహత్ నగర్ నుండి గంజాయి తెచ్చుకునేవాడు. గత సంవత్సరం 2024 లో మార్కెట్ పోలీస్టేషన్ వారు చేసిన పట్టుబడి చేసే గంజాయి కేసులో జైలుకు పంపినారు. అయినా కూడా అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. నిందితుడు శివశంకర్ నల్గొండ పట్టణంలో గంజాయి అలవాటు ఉన్నవారు చాలామంది ఉన్నారు అని, వారికి గంజాయిని అమ్మి ఎక్కువ మొత్తంలో సొమ్ము చేసుకోవచ్చని దురుద్దేశంతో, వారం రోజుల క్రితం ముగ్గురు నిందితులు కలిసి పాత్ నగర్ లోని ఒక మహిళ నుండి 1.5 కేజీల గంజాయిని కొనుగోలు చేసి నల్గొండకు




తీసుకొని వచ్చారు. అందులో కొంత భాగాన్ని చిన్న చిన్న పాకెట్లుగా చేసి నల్గొండ పట్టణంలోని అవసరం ఉన్న కొంతమంది వ్యక్తులకు పాకెట్ ఎనిమిది వందల రూపాయలు చొప్పున అమ్మాడు. 28 జులై 2025 న ఉదయం మిగిలి ఉన్న గంజాయిని ముగ్గురు వ్యక్తులు సమంగా పంచుకొని నల్గొండ పట్టణంలో అమ్మడానికి వెళ్దామని చూస్తుండగా పోలీసు వారు నమ్మదగిన సమాచారం మేరకు వారిని పట్టుబడి చేసారు. వారి వద్దనుండి 1.21 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు శివ శంకర్ మరియు శబరి గిరీష్ ల నుండి వారు ఉపయోగించిన రెండు స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుబడి చేసిన నల్గొండ వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి ఎస్ఐ సైదులు,గోపాల్ రావు సిబ్బంది షకీల్, సత్యనారాయణ, లింగస్వామి, సైదులు, అఖిల్ లను నల్గొండ జిల్లా ఎస్. పి శరత్ చంద్ర పవార్ ఐ. పి.ఎస్ అభినందించారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి

**- ఎంపీడీవో లెంకల గీతారెడ్డి**

**తుర్కపల్లి, జూలై 29 (వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 141 ఇండ్లకు గాను 70 ఏళ్లు పనులు నడుస్తున్నట్లు తెలిపారు. మిగతావారు కూడా త్వరలో ముగ్గు పోసుకొని ఇండ్ల పనులను ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ శ్రీరాములు, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి ఒగ్గు మధు, కరోబార్ పలుగుల ప్రశాంతి ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఘనంగా నాగుల పంచమి పర్వదినం వేడుకలు, అభిషేకాలు


**చౌటుప్పల్, జూలై 29 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో నాగుల పంచమి వేడుకలను మంగళవారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. పుట్టలలో పాలు పోసి అభిషేకాలు చేసి నాగదేవతలను



పూజించుకున్నారు. చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగా మహిళా భక్తులు పెద్ద ఎత్తున నాగదేవతకి పంచామృతాభిషేకములు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగదేవత విగ్రహ దాతలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్ దంపతులు నాగదేవతకి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం వేద పండితులు పెద్ది కిషోర్ శర్మ వేదమంత్రాలు చరణాల మధ్యన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త, గుర్రం వెంకటేష్, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

## కేఎచ్ఆర్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ

**ఆత్మకూరు (ఎం), జూలై 29 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జడ్పీ హై స్కూల్,ప్రైమరీ స్కూల్స్, అన్ని అంగన్వాడీ సెంటర్లలో విద్యార్థులకి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం విద్యా



ర్థులు కొప్పుల హరిదీప్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కేఎచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు నాగయ్య, మంగ శ్రీను,యాట ప్రవీణ్, యాట మల్లికార్జున్,దండు నవీన్,ఉదేశ్, శశి,హరికృష్ణ, మత్యగిరి, మహేష్,రాఖీ,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో 31 వరకు స్పాట్ అడ్మిషన్ల గడువు

**మోత్కూరు: జూలై 29 (వార్త వేదిక సూర్య):** సాంఘిక ,సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఈ విద్యా సంవత్సరానికి (2025-26) ఇంటర్మీడియట్ లో ఖాళీగా ఉన్న సీట్లకు తక్షణ ప్రవేశాలు చేపడుతున్నామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.శారద తెలిపారు. మంగళవారంనాడు ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎంపీసీ, బైపిసి గ్రూపులలో మిగిలి ఉన్న సీట్ల గాను ఎంపికైన వారికి సీట్లు కేటాయిస్తామని చెప్పారు. ఇంటర్మీడియట్ ప్రవేశానికి పదవ తరగతి మార్చి 2025 లో పాసైన విద్యార్థులకు ఈనెల 31న ఉదయం 9 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు, ( టి సి, బోనఫైడ్, కుల, ఆదాయ , రేషన్ కార్డు, పదవ తరగతి మార్కుల మెమో )లతో పాటు మూడు పాస్ పోర్టు



సైజుల ఫోటోలు మూడు సెట్లు జిరాక్స్ పత్రాలతో తమ కళాశాలలో సంప్రదించవచ్చని తెలిపారు. అదేరోజు సాయంత్రం 4 గంటలకు అరవల జాబితా ప్రదర్శిస్తామని ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.






# బీసీ రిజర్వేషన్‌పై బిజెపి వైఖరి స్పష్టం చేయాలి

**సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా**

**చౌటుప్పల్, జూలై 29 (వార్త వేదిక సూర్య):** సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం చౌటుప్పల మున్సిపాలిటీ లోని లింగారెడ్డి గూడెం ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం రోజున నిర్వహించుకోవడం జరిగింది. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోశిక స్వామి గారు జెండా ఆవిష్కరణ చేసి సమావేశాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలలో 42% బిసి రిజర్వేషన్ అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పై స్పష్టత ఇవ్వకుండా నాన్చుడు ధోరణిని తో తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తుంది అన్నారు. తక్షణమే బీసీ రిజర్వేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ పై రాష్ట్రంలోని అఖిలపక్షాల



పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి బిసి రిజర్వేషన్ సాధనకై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదం లో నేటికీ 50 మంది మరణించినప్పటికీ కుటుంబాలకు అందవలసిన ఆర్థిక సహాయం నేటికీ అందలేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం బాధ్యత వహించి వారి వారి కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ గారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టు పెల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, జనీ గల పెంటయ్య, బూర్గు కృష్ణారెడ్డి, దాసరి పాండు, గుంటోజు శ్రీనివాస చారి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, రా గిరి కిష్టయ్య, అవ్వారి రామేశ్వరి, ఆదిమూలం నందీశ్వర్, భోయ యాదయ్య, పల్లె మధు, బత్తుల దాసు, తిగుల్ల శ్రీను, తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వాడి వేడి

## ప్రధాన పార్టీలు ఎన్నికలకు సిద్ధం!

**సంస్థాన్ నారాయణపురం, జూలై 29(వార్త వేదిక సూర్య):** అధికార కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో బలపడాలని యోచిస్తుంది. నియోజక వర్గాలుగా సమీక్షిస్తూ ప్రత్యేక కార్యచరణను సిద్ధం చేస్తుంది.క్షేత్రస్థాయిలో ఉన్న నేతలు కూడా పార్టీ గెలుపు కోసం కృషి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు .హస్తం జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నియోజకవర్గం ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పావులు కదుపుతున్నారు. షెడ్యూల్ వచ్చే నాటికి గ్రౌండ్ క్లియర్ గా ఉండాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇందులో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తెల్ల రేషన్ కార్డులు జారీ ,రైతు రుణమాఫీ,సన్న బియ్యం,రైతుకు బోనస్, అధికారంలోకి రాగానే రుణమాఫీ చేశాం అనే విషయాన్ని ప్రస్తావిస్తూ జనాల్లోకి వెళ్ళనుంది .అంతే కాకుండా రైతు భరోసాతో పాటు రైతు కూలీలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేశామని కాంగ్రెస్ పార్టీ చెప్పనుంది .వీటికి తోడుగా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల స్కీంను మరో అస్త్రంగా భావిస్తుంది. ఫ్రీ బస్సు పథకం ,ఉచిత విద్యుత్ తో పాటు ఈ ఏడాది కాలంలో సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తుంది .ఈ వ్యూహాల ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది .పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గ్రామస్థాయిలో పార్టీకి గత వైభవం తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తుంది. ఇటు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఈ పరిణామాలు అన్నింటిని అనుకూలంగా మలుచుకోవడం ద్వారా గ్రామ మండల జిల్లా పరిషత్ పీఠాలపై హస్తం జెండా ఎగరవేయాలని బలంగా భావిస్తుంది కాంగ్రెస్ పార్టీ.

### గులాబీ జెండా బిఆర్ఎస్

స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని సీట్లను కైవసం చేసుకోవడం భావిస్తుంది .దీనితో పాటు పల్లె ఫలితం నుండి కాంగ్రెస్ పతనానికి




నాంది పలికేలా కార్యకర్తలు పనీ చేయాలని సీనియర్ నేతలు పావులు కదుపుతున్నారు. ప్రభుత్వ పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలకి ఇస్తూ నిరుపేదలను విస్మరించారని పలువురు అర్హులైన నిరుపేదలు వాపోతున్నారు.రాష్ట్రంలో ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అందించకుండా కాంగ్రెస్ నాయకుల అరాచకమైన పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపిస్తున్నారు.. ప్రతి ఒక్కరూ సమన్వయంతో ఉండి కాంగ్రెస్ కు చెక్ పెట్టాలని సీనియర్ నేతలు భావిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని నిరుద్యోగులను నట్టేట్ట ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో పోలిస్తే కోల్పోయిన స్థానాన్ని తిరిగి పొందేందుకు మరియు తన ఓట్ల వాటాను పెంచుకునే ప్రయత్నంలో స్థానిక సంస్థల ఎన్నికలకు తమ శక్తినంత కేంద్రీకరిస్తుంది బిఆర్ఎస్ పార్టీ. స్థానిక సమస్యల చుట్టూ ఎక్కువగా కేంద్రీకృతమై ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్ల విశ్వాసాన్ని తిరిగి పొందేందుకు తమకు మంచి అవకాశాన్ని ఇస్తాయని కొంతమంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు విశ్వసిస్తున్నారు.గ్రామాలలో అధికార కాంగ్రెస్పై బలమైన ప్రభుత్వ వ్యతిరేకత భావాన్ని తమకు అనుకూలంగా పనిచేస్తుందని కూడా వాదిస్తున్నారు.

### ఓటర్ల మనోభావాలకు వాస్తవిక ప్రతిబింబం బిజెపి

స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి నాయకులు కీలకమైన యుద్ధభూమి గా చూస్తారు.స్థానిక పాలన సమస్యల ఆధారంగా ఓటర్ల మనోభావాల వాస్తవిక ప్రతిబింబాన్ని అందిస్తారు.మెజారిటీ సీట్లు గెలుచుకొని తమ అట్టడుగు స్థాయి బలాన్ని ప్రతిష్టించాలని తమ ఓటర్ల సామర్థ్యాన్ని పటిష్ఠం చేసుకోవాలని బిజెపి ఈ ఫలితాలు భవిష్యత్తులో వచ్చే రాష్ట్రస్థాయి పోటీలలో తమ అభ్యర్థులపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయని నాయకులు విశ్వసిస్తున్నారు. ఈ విధంగా ఎవరికీ వారే వ్యూహాలు రచిస్తూ ప్రజల మెప్పు పొందేందుకు ముందుకు వెళుతున్నారు.ఇంకా వారి వ్యూహాలకు తెరపడాలంటే ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే...

# స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామికి నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం

**యాదాద్రి/స్వర్ణగిరి, జూలై 29(వార్త వేదిక సూర్య):** తెలంగాణ యాదాద్రి తిరుమల పుణ్యక్షేత్రం అయినస్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మంగళవారం ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం



జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది.ఉదయం 5:30 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 5:45 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు సుగంధ భరితమైన పుష్పమాలలను మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య తీసుకోని వచ్చి శ్రీ స్వామి వారికి తోమాల సేవ నిర్వహించారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో



శ్రావణ మాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి నిత్యార్చనలు పూర్తి అయిన తరువాత,నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు.ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హోవనం నిర్వహించారు. అర్చక స్వాములు నవ కలశ పంచామృత అభిషేకాన్ని వైభవపేతంగా నిర్వహించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన



స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

## డ్రగ్స్ మదక ద్రవాలపై అవగాహన

**మోత్కూరు, జూలై 29 (వార్త వేదిక సూర్య):** మండల న్యాయ సేవాది కార సంస్థ (ఎమ్.ఎల్ ఎ.సి ) రామన్నపేట న్యాయ సేవా ఆధ్వర్యంలో మోత్కూరు మండలం పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల మండలం మోత్కూరులి యందు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధి కురిమేటి యాదయ్య మంగళవారం నాడు విద్యార్థులకు బాలల హక్కులు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ,డ్రాప్ ఔట్, చైల్డ్ మ్యారేజ్ , డ్రగ్స్ తదితర అంశాలపై అవగాహణ కల్పించారు.



అనంతరం పాఠశాల పరిశుభ్రత, నాణ్యమైన బోజన వసతి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐ.శారద, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ వెంకట స్వామి, పాఠశాల సిబ్బంది, సిహెచ్ గోవర్ధన్ రెడ్డి, వై మల్లికార్జున్, జి ప్రవీణ్, కల్పన తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత


**మోత్కూరు, జూలై 29 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమాట్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ప్రముఖ వ్యాపార వేత్తలు హైదరాబాద్ వాస్తవ్యులు సి.హెచ్.మధు, వినీత మంగళవారం నాడు నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరవెల్లి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం

**మోత్కూరు, జూలై 29 (వార్త వేదిక సూర్య):** లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలతో పాటు ఏ ఇతర వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మోత్కూరు ఎస్సై కొంపల్లి సతీష్ హెచ్చరించారు. మంగళవారం నాడు స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ద్విచక్ర వాహనాలను, కార్లను ముమ్మరంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను మైనర్లకు వద్దని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వాహనాలకు నెంబర్




ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సింహ్మా,, కానిస్టేబుల్ రామ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# 'ఉస్తాద్ భగత్ సింగ్' క్లైమాక్స్ చిత్రీకరణ పూర్తి


పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవన్ కళ్యాణ్-హరీష్ శంకర్ కలయికలో వస్తున్న చిత్రం కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ తన బాధ్యతలతో బిజీగా ఉన్నప్పటికీ, క్యాబినెట్ సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ, హరి హర వీరమల్లు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నప్పటికీ.. 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పవర్ స్టార్ యొక్క అంకితభావం మరియు కష్టపడి పనిచేసే స్వభావానికి ఇది నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ సినిమా క్లైమాక్స్ చిత్రీకరణను తాజాగా చిత్ర బృందం పూర్తి చేసింది. దర్శకుడు హరీష్ శంకర్ భావోద్వేగాలు మరియు యాక్షన్ తో కూడిన అద్భుతమైన క్లైమాక్స్ ను రూపొందించారు. ఈ చిత్రానికి ప్రధాన బలాలలో ఒకటిగా నిలిచే ఈ అత్యంత పవర్ ఫుల్ సీక్వెన్స్ కు నబకాంత మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. పవన్ కళ్యాణ్ యొక్క అత్యుత్తమ ప్రదర్శనతో ఈ సీక్వెన్స్ అద్భుతంగా వచ్చింది.

చిత్రీకరణ పూర్తయిన తర్వాత, నబకాంత మాస్టర్ బృందానికి మరియు ఫైటర్లు అందరికీ ఫోటోగ్రాఫ్స్ ఇచ్చిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, క్లైమాక్స్ సీక్వెన్స్ అద్భుతంగా రావడానికి కృషి చేసినందుకు వారిని అభినందించారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు.. మాస్ ప్రేక్షకులు, యాక్షన్ ప్రియులు మెచ్చేలా ఈ చిత్రం ఉంటుందని నిర్మాతలు హామీ ఇచ్చారు.

ఈ చిత్రంలో శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. పార్థిబన్, కె.ఎస్. రవికుమార్, రాంకీ, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, నాగ మహేష్, టెంపర్ వంశీ తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

# 'వార్ 2' లోని అన్ని భాషల్లో లవ్ సాంగ్

సూపర్ స్టార్ హృతిక్ రోషన్ కియారా అద్వానీ నటించిన వార్ 2 నుండి మొదటి పాట జూలై 31న తెలుగు, తమిళం, హిందీ భాషలలో విడుదల కానుంది. ఈ పాటను కియారా అద్వానీ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయబోతున్నారు. హృతిక్ రోషన్ మరియు కియారా అద్వానీ నుండి వస్తోన్న ఈ రొమాంటిక్ ట్రాక్ ఒక ఫ్లాష్‌బ్యాక్ సాంగ్, ఇది హృతిక్ కబీర్ మరియు కియారా కావ్య గా ఎమోషన్ సాంగ్ గా తెరకెక్కింది, ఈ సాంగ్ కబీర్ గతాన్ని తిరిగి గుర్తుచేసే లవ్ సాంగ్ గా చెప్పవచ్చు. ఈ రొమాంటిక్ సాంగ్ హృతిక్ యొక్క రహస్యమైన గూఢచారి మరియు కియారా ఫ్రాంచైజీకి కొత్తగా జోడించబడిన వారి మధ్య నేపథ్య కథలోకి తీసుకొనివెళుతోంది. వార్ 2 టీజర్ మరియు ట్రైలర్ కబీర్ యొక్క మోసపూరిత పంథాను మరియు అధిక-పనుల యాక్షన్‌ను టీజ్ చేయగా, ఫ్లాష్‌బ్యాక్ ట్రాక్ భావోద్వేగాలను జోడిస్తుంది, అభిమానులకు ఈ మిషన్ వెనుక ఉన్న వ్యక్తి గురించి తెలియజేస్తోంది. రోమ్ ,టస్కానీతో సహా ఉత్కంఠభరితమైన యూరోపియన్ ప్రదేశాలలో చిత్రీకరించబడిన ఈ పాట, సెట్ నుండి లీక్ అయిన విజువల్స్ వైరల్ అయినప్పుడు ఇప్పటికే భారీ సంచలనాన్ని సృష్టించింది. ఇప్పుడు, అభిమానులు ఆ విజువల్స్‌ను సజీవంగా ఉండే పాటలో చూడటానికి ఎదురు చూడవచ్చు, ఈ సాంగ్ వినడానికి మరియు చూడడానికి ఇంప్రెసివ్‌గా ఉండనుంది.



# విజయ్ దేవరకొండ కెరీర్‌లో 'కింగ్‌డమ్' మైల్ స్టోన్‌గా నిలుస్తుంది

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'కింగ్‌డమ్'. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి తీసుకువెళ్ళింది. సోమవారం(జూలై 26) సాయంత్రం హైదరాబాద్ లోని యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్ లో 'కింగ్‌డమ్' ప్రీ రిలీజ్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. అభిమానుల కోలాహలం నడుమ అతిరథ మహారథుల సమక్షంలో వైభవంగా జరిగిన ఈ వేడుకలో అనిరుధ్ సంగీత ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



'కింగ్‌డమ్' ప్రీ రిలీజ్ వేడుకలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "మరో రెండు రోజుల్లో జులై 31న మిమ్మల్ని థియేటర్లలో కలవబోతున్నాం. మనసులో కొంచెం భయం ఉంది, అదే సమయంలో ఓ మంచి సినిమా చేశామనే సంతృప్తి ఉంది. 'కింగ్‌డమ్' అవుట్ పుట్ పట్ల టీమ్ అందరం సంతోషంగా ఉన్నాము. ఈరోజు నేను అభిమానుల గురించి ప్రత్యేకంగా మాట్లాడాలి అనుకుంటున్నాను. మీరు నాకు దేవుడిచ్చిన వరం. సినిమాలు హిట్ అయినా, ఫ్లాప్ అయినా.. అదే ప్రేమ, అదే నమ్మకం నాపై చూపిస్తున్నారు. ఈ రోజు ఫ్యాన్ మీట్ లో దాదాపు రెండు వేల మందిని కలిశాను. అందులో ఎక్కువమంది నాతో చెప్పిన మాట 'అన్నా ఈసారి మనం హిట్ కొడుతున్నాం'. నన్ను మీ వాడిని చేసేసుకున్నారు. నా విజయాన్ని చూడాలని మీరు కోరుకుంటున్నాను. సినిమా వల్లే మీకు నేను పరిచయం అయ్యాను. మీ కోసం ప్రతి సినిమాకి ప్రాణం పెట్టి పనిచేస్తాను. మీరందరూ నా నుంచి కోరుకుంటున్న హిట్ 'కింగ్‌డమ్'తో రాబోతుంది. ఇది విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' కాదు.. గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్'. ఈ కథ ఆలోచన పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఈ సినిమా పని మీదే ఉన్నాడు గౌతమ్. ఒక పర్ఫెక్ట్ సినిమా ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఇప్పటికీ వర్క్ చేస్తున్నాడు. అందుకే ఈ వేడుకకి రాలేకపోయాడు. ఆ తర్వాత ఇది అనిరుధ్ రవిచందర్ 'కింగ్‌డమ్'. పాటలు ఇప్పటికే విన్నాము. నేపథ్యం సంగీతం కూడా అదిరిపోతుంది. నా సినిమాకి అనిరుధ్ సంగీతం అందిస్తే బాగుంటుంది అనుకునేవాడిని. అది 'కింగ్‌డమ్'తో నెరవేరింది. తన సంగీతంతో సినిమాని మరో స్థాయికి తీసుకెళ్ళాడు. ఆ తర్వాత ఇది ఎడిటర్ నవీన్ నూలి 'కింగ్‌డమ్'. నాలో ఒక ఫైర్ ఉంటుంది. మా వాళ్లకి బెస్ట్ ఇవ్వాలని కోరిక ఉంటుంది. ఈసారి నాకు ఇంత ఫైర్ ఉన్న టీమ్ దొరికింది. అలాగే ఇది నాగవంశీ 'కింగ్‌డమ్'. ఎంతో రిస్క్ చేసి ఈ సినిమా చేశారు.

## స్పోర్ట్స్ | SPORTS

# పిచ్ క్యూరేటర్‌తో కోచ్ గంభీర్ వాగ్వాదం

టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, లండన్‌లోని ఓవల్ స్టేడియం పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. 'కేవలం ఇక్కడ నువ్వు ఓ మైదాన సిబ్బంది మాత్రమే. టీమ్ఇండియాకు నువ్వేం చెప్పాల్సిన అవసరం లేదు. ఏం చేయాలో మాకు





తెలుసు. కావాలంటే మీ అధికారులకు ఫిర్యాదు చేస్కో' అంటూ గంభీర్ అతడిని తీవ్రంగా హెచ్చరించినట్లు వీడియోలో కనిపిస్తోంది. అయితే, వారిద్దరి మధ్య వాగ్వాదానికి గల కారణం మాత్రం స్పష్టంగా తెలియలేదు. తెందూల్కర్ - అండర్సన్ ట్రోఫీలో భాగంగా టీమ్ఇండియా, ఇంగ్లాండ్‌ల మధ్య జులై 31 నుంచి చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా జరగనుంది. ఈ క్రమంలోనే ట్రెయినింగ్ సెషన్‌లో భాగంగా జట్టు ఆటగాళ్లతో గంభీర్ నెట్స్‌లో సాధన చేయిస్తున్నాడు. ఇంతలో క్యూరేటర్ లీ ఫోర్టిస్ అక్కడికి చేరుకొని ఏదో విషయం చెప్పాడు. ఇదే వారిద్దరి మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. మాటామాటా పెరగడంతో భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కలగజేసుకొని క్యూరేటర్ లీ ఫోర్టిస్‌ను కాస్త దూరంగా తీసుకుకొని వెళ్లిపోయినా, వారిద్దరి మధ్య వాగ్వాదం కాసేపు కొనసాగింది. కాగా, ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉండగా, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. దీంతో చివరి టెస్టులో విజయం సాధించి సిరీస్‌ను డ్రాగా ముగించాలని భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.అంతకుముందు లండన్‌లోని భారత హైకమిషన్ నిర్వహించిన కార్యక్రమంలో టీమ్ఇండియా కోచ్ గంభీర్, క్రికెటర్లు, ప్రవాస భారతీయులు, భారత సంతతికి చెందిన బ్రిటన్ ఎంపీలు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు. ఈ క్రమంలో మాట్లాడిన గంభీర్ ఇప్పటికే టెస్టు సిరీస్‌లో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్‌పై ఆఖరి మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశాడు"భారత్- ఇంగ్లాండ్ మధ్య చరిత్ర ఉంది. అందుకే ఇంగ్లాండ్‌లో భారత్ జట్టు పర్యటించినప్పుడు ఎల్లప్పుడూ సవాల్‌గా ఉంటుంది. మేము యూకే పర్యటించినప్పుడల్లా మంచి మద్దతు లభిస్తుంది. ఈ గౌరవాన్ని ఎప్పటికీ మర్చిపోం. ఈ పర్యటనలోని ప్రతి అంశాన్ని గుర్తుంచుకుంటాం. దేనినీ తేలికగా తీసుకోం. గత ఐదు వారాలు రెండు దేశాలకు ఉత్తేజమైన క్షణాలు. ఈ సిరీస్‌లోని క్రికెట్ క్వాలిటీ ప్రతి క్రికెట్ ప్రేమికుడిని గర్వపడేలా చేసిందని నేను కచ్చితంగా నమ్ముతున్నాను" అని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు.కాగా, భారత్‌తో నాలుగో టెస్టులో చివరి రోజు మాండేటరీ ఓవర్లు ఆరంభం కావడానికి ముందు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ డ్రా కోసం ప్రతిపాదించినా భారత బ్యాటర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అంగీకరించలేదు. దీంతో ఇంగ్లిష్ ఆటగాళ్లు భారత బ్యాటర్లతో అమర్యాదకరంగా వ్యవహరించడం పెద్ద చర్చకే దారి తీసింది.

# మహేష్ తాంబే సరికొత్త వరల్డ్ రికార్డు..

క్రికెట్ అభిమానులంతా ఆశ్చర్యపోయే విధంగా ఫిన్‌లాండ్ క్రికెట్ జట్టుకు చెందిన బౌలర్ మహేష్ తాంబే అద్భుతమైన రికార్డును నెలకొల్పాడు. ఎస్టోనియా క్రికెట్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 8 బంతుల్లో 5 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. దీంతో టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 5 వికెట్లు తీసిన బౌలర్‌గా మహేష్ తాంబే ప్రపంచ రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించడానికి ఆయన కేవలం 2 ఓవర్లలో 19 పరుగులు మాత్రమే ఇచ్చాడు. గతంలో ఈ రికార్డు బహ్రెయిన్‌కు చెందిన జునైద్ అజీజ్ పేరిట ఉండేది. ఆయన 2022లో జర్మనీపై 10 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టారు. కానీ, మహేష్ తాంబే అంతకంటే తక్కువ బంతుల్లోనే ఈ రికార్డు పూర్తి చేశాడు.ఆదివారం జరిగిన ఫిన్‌లాండ్ వర్సెస్ ఎస్టోనియా మూడో టీ20 మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఎస్టోనియా 19.4 ఓవర్లలో 141 పరుగులు చేసింది. ఒకానొక దశలో ఎస్టోనియా 14.3 ఓవర్లలో 104 పరుగులు చేసి, 8 వికెట్లు చేతిలో ఉండటంతో మంచి స్థితిలో ఉంది. కానీ మసూద్ మూడో వికెట్‌గా వెనుదిరిగిన తర్వాత వికెట్లు వరుసగా పడిపోయాయి. మహేష్ తాంబేతో పాటు జునైద్ ఖాన్ 2 వికెట్లు తీయగా, అమ్జాద్ షేర్, అఖిల్ అర్జునం, మాధవ ఒక్కో వికెట్ పడగొట్టారు.తాంబే కేవలం 8 బంతుల్లోనే 5 వికెట్ల ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు. అతను 5 వికెట్లు పడగొట్టిన బ్యాట్స్‌మెన్‌లు - స్టెఫెన్ గోచ్, సాహిల్ చౌహాన్, ముహమ్మద్ ఉస్మాన్, రూపమ్ బారువా, ప్రణయ్ గీవాలా. ఫిన్‌లాండ్ జట్టు 142 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో 5 వికెట్ల తేడాతో ఛేదించి విజయం సాధించింది.



# ఇంగ్లాండ్ పర్యటన సవాలే

## టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్

ఇంగ్లాండ్ పర్యటన భారత్‌కు ఎల్లప్పుడూ సవాలుతో కూడుకుని ఉంటుందని టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. అయితే ప్రస్తుతం జరుగుతున్న టెస్టు సిరీస్‌లో క్వాలిటీ ప్రతి క్రికెట్ ప్రేమికుడిని గర్వపడేలా చేసిందని కొనియాడాడు. తాము ఇంగ్లాండ్‌లో పర్యటించినప్పుడల్లా విశేషమైన మద్దతు లభిస్తోందని తెలిపాడు. మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టు డ్రాగా ముగిసిన సందర్భంగా భారత హైకమిషన్ లండన్‌లోని ఇండియా హౌస్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో గంభీర్ వ్యాఖ్యలు చేశాడు."భారత్- ఇంగ్లాండ్ మధ్య చరిత్ర ఉంది.



అందుకే ఇంగ్లాండ్‌లో భారత్ జట్టు పర్యటించినప్పుడు ఎల్లప్పుడూ సవాల్‌గా ఉంటుంది. మేము యూకే పర్యటించినప్పుడల్లా మంచి మద్దతు లభిస్తుంది. ఈ గౌరవాన్ని ఎప్పటికీ మర్చిపోం. ఈ పర్యటనలోని ప్రతి అంశాన్ని గుర్తుంచుకుంటాం. దేనినీ తేలికగా తీసుకోం. గత ఐదు వారాలు రెండు దేశాలకు ఉత్తేజమైన క్షణాలు. ఈ సిరీస్‌లోని క్రికెట్ క్వాలిటీ ప్రతి క్రికెట్ ప్రేమికుడిని గర్వపడేలా చేసిందని నేను కచ్చితంగా నమ్ముతున్నాను" అని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు.లండన్‌లోని భారత హైకమిషన్ నిర్వహించిన కార్యక్రమంలో టీమ్ఇండియా కోచ్ గంభీర్, క్రికెటర్లు, ప్రవాస భారతీయులు, భారత సంతతికి చెందిన బ్రిటన్ ఎంపీలు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు. ఈ క్రమంలో గంభీర్ ప్రసంగించాడు. ఇప్పటికే టెస్టు సిరీస్‌లో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్‌పై ఆఖరి మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేయాలని ఆయన అభిప్రాయపడ్డాడు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో టీమ్ ఇండియా చూపించిన పోరాట స్ఫూర్తి అద్భుతమని యూకేలోని భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి తెలిపారు. భారత ఆటగాళ్ల స్ఫూర్తి దేశంలోని అసమానతలను ఎదుర్కోవాలనే సంకల్పానికి సరైన ప్రతిబింబంగా అభివర్ణించారు. "ఇది గొప్ప సిరీస్. మంచి స్ఫూర్తితో ఆడారు. కానీ అన్నింటికంటే ఉత్తమమైన విషయం ఏమిటంటే అసలైన టెస్ట్ క్రికెట్‌ను ఈ సిరీస్‌లో చూశాం. ఐదు రోజుల పాటు మ్యాచ్‌లు చూశాం. టీమ్ ఇండియా ఈ సిరీస్‌లో నైపుణ్యాన్ని ప్రదర్శించింది. చివరి టెస్ట్‌లో ఏమి జరిగినా ఫర్వాలేదు. టీమ్ఇండియాను చూసి గర్వపడుతున్నాం." అని దొరైస్వామి పేర్కొన్నారు.ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ రిచర్డ్ గౌల్డ్ సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో ఇటీవలే భారత్- యూకే మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ప్రస్తావించారు. ఇండియా- యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం క్రీడలతో సహా రెండు దేశాల మధ్య సహకారానికి అపారమైన పరిధికి సంకేతంగా పేర్కొన్నారు. భారత్-ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో ఇప్పటివరకు జరిగిన నాలుగు మ్యాచ్‌లు ఫలితం కోసం ఐదో రోజు వరకు వెళ్లాయన్నారు. గురువారం (జులై 31) నుంచి ఓవల్ లో యుద్ధం తిరిగి ప్రారంభమవడాన్ని చూడటానికి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు.అలాగే ఈ సమావేశం తర్వాత ప్రముఖ కామెంటేటర్, టీమ్ ఇండియా మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి కెప్టెన్ శుభ్ మన్ గిల్‌తో సహా కొంతమంది ఆటగాళ్లతో మాట్లాడారు. మరోవైపు, భారత కెప్టెన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. "సిరీస్ ప్రారంభానికి ముందు నేను నిజంగా నా అత్యుత్తమ ప్రదర్శనను ఇవ్వలేదనిపించింది. నన్ను నేను నిరూపించుకోవాలనుకున్నాను. సిరీస్‌కు ముందు నా ఆటపై దృష్టి పెట్టాను. నాలుగో రోజు మేమున్న స్థితి నుంచి మ్యాచ్‌ను డ్రా చేసుకోవడం అసాధారణ విషయం." అని గిల్ అభిప్రాయపడ్డాడు.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**